# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 30, డిసెంబర్ 2024 16 పేజీలు


## రాజన్నను దర్శించుకున్న పాట్నా హైకోర్టు జడ్జి



వేములవాడప్రభాతవార్త: వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానాన్ని పాట్నా హైకోర్టు జడ్జి జస్టిస్ జి. అనుపమ చక్రవర్తి దంపతులు ఆదివారం దర్శించుకున్నారు. జస్టిస్ దంపతులకు ఆలయ సంప్రదాయ ప్రకారం పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.

16లో...



## కమ్మేస్తున్న డంపింగ్ యార్డ్ పొగ

2 లో..

ఆదర్శ పాఠశాల సమీపంలోనే డంపింగ్ యార్డ్

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే పరిశుభ్రత కార్యక్రమాలు ఆదర్శ పాఠశాలకు వర్తించవా..!

భయాందోళనలో హాస్టల్ విద్యార్థులు, ప్రజలు

సాయంత్రం రాత్రి వేళల్లో ఆదర్శ పాఠశాల హాస్టల్, 11వ, 12వ వార్డు అంగడి బజార్ వరకు వ్యాపిస్తున్న పొగలు

రాత్రి సమయంలో పొగలు కమ్మేయడంతో శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతున్న ప్రజలు

ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు, నాయకులు

కొడిమ్యాల, ప్రభాతవార్త: దేశంలో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా పట్టణాలు గ్రామాలలో పారిశుధ్యపథకం పై ప్రత్యేక దృష్టి సారించి అమలు చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అదేవిధంగా రాష్ట్రాలలో కూడా ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం పారిశుధ్యం పై పట్టణాలలో గ్రామాలలో ప్రత్యేక దృష్టి సారించి తడి చెత్త పొడి చెత్త అనే వేరు వేరు బుట్టలలో వేసి పరిసరాల పరిశుభ్రత కోసం గ్రామపంచాయతీ లేదా మున్సిపాలిటీ వారి ప్రత్యేక వాహనంలో...

2 లో..

## సంక్రాంతిలోపు ఫీజు రీయంబర్స్‌మెంట్ చెల్లించాలి

2 లో..



2లో...

రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాల్సిందే

మన్మోహన్ సింగ్‌ను రబ్బర్ స్టాంప్‌గా మార్చింది కాంగ్రెస్ కాదా?

కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

కరీంనగర్, ప్రభాతవార్త: వచ్చే సంక్రాంతి లోపు ఫీజు రీయంబర్స్ మెంట్ మెత్తాన్ని చెల్లించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి తరువాత మహోద్యమాలు చేసి రాష్ట్ర ప్రభుత్వ మెడలు వంచి తీరుతామన్నారు. అట్లాగే ఇచ్చిన మాట మేరకు కట్టుబడి వెంటనే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

## సంతోషాలతో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకుందాం

వేడుకల పేరుతో ప్రజా జీవనానికి భంగం కలిగిస్తే ఉపేక్షించం

జిల్లా వ్యాప్తంగా పటిష్ట పోలీస్ బందోబస్త్‌తో పెట్రోలింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త: సంతోషాల మధ్య నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రజలకు సూచించారు. నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న వేళ జిల్లా పరిధిలోని ప్రజలు ప్రశాంతమైన వాతవరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ పోలీస్ శాఖ తరుపున భద్రత ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ఆదివారం తెలిపారు.

## పట్టభద్రులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: నిరుద్యోగ యువతకు ఉద్యోగ రూపకల్పనలో తన వంతుగా కృషి చేస్తానని, రాబోయే రోజుల్లో అన్ని వర్గాల పట్టభద్రులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్‌రెడ్డి స్పష్టం చేసారు. ఆదివారం మంచిర్యాల పట్టణంలో జిల్లా స్థాయి పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.

మంచిర్యాలలో.. పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో ఆల్ఫోర్స్.. నరేందర్ రెడ్డి



2 లో..

# పట్టభద్రులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా

మొదటి పేజీ తరువాయి..

ఆదివారం మంచిర్యాల పట్టణంలో జిల్లా స్థాయి పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రైవేట్ ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉద్యోగులు, బ్యాంకు ఉద్యోగులు, ఇన్సూరెన్స్ ఉద్యోగులు, మెడికల్ రిప్రజెంటేటివ్స్, మైన్స్‌లో పనిచేస్తున్న ఉద్యోగులు పాల్గొనగా, ముఖ్య అతిథిగా ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా మహిళలు మంగళహారతులతో, కోలాటాలతో, నుదుటున కుంకుమ దిద్ది నరేందర్ రెడ్డికి స్వాగతం పలికారు. అనంతరం చదువుల తల్లి సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రైవేట్ జూనియర్, డిగ్రీ, పిజీ కళాశాల యాజమాన్యాలకు ప్రభుత్వం నుండి రావాల్సిన ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలను ఇప్పించేందుకు తన వంతుగా కృషి చేస్తానని, యాజమాన్యాలు మూడోసారి సమ్మె చేయడానికి పావులు కదుపుతున్నారని అన్నారు. గత 15 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు, ఉద్యోగ భద్రతతో కూడిన (మినిమం పేస్కేల్) అమలుతో పాటు వారి ఉద్యోగాలను రెగ్యులరైజేషన్ చేయాలని సమ్మె చేస్తున్నారన్నారని, ఉట్నూర్‌లో ఐటిడిఏ ఉద్యోగులు సమ్మె చేస్తున్నారని, ప్రభుత్వం స్పందించి ఎస్ఎస్ఏ-ఐటిడిఏ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. బిటెక్, ఎంటెక్ చదువుకున్న 70 శాతం మంది యువత సింగరేణి మైన్స్‌లో పనిచేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే 50వేల ఉద్యోగాలు ఇచ్చిందని, ఈ ప్రక్రియ ఆరంభ శూరత్వం కాకుండా మిగతా నాలుగు సంవత్సరాలు కూడా అదే విధంగా ఉద్యోగ రూపకల్పనలో ముందుండాలని నరేందర్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో సమ్మెలు మంచి పరిణామం కాదని, ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకుని సమ్మె విరమించి విధుల్లో హాజరయ్యే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, వారికి భద్రత కూడిన హామీ



ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. అన్ని గ్రంథాలయాలు మౌలిక సదుపాయాలతో పాటు ప్రభుత్వ పక్షాన మధ్యాహ్న భోజనం ఏర్పాటుకు కృషి చేస్తానని నరేందర్ రెడ్డి స్పష్టం చేసారు. బిసి, ఎస్సి, ఎస్టి స్టడీ సర్కిల్‌లో ఫుల్ టైం ఎంప్లాయిస్, ట్రైనర్స్‌ను నియమించి నిరంతరం ట్రైనింగ్ ఇచ్చే విధంగా కృషి చేయాలన్నారు. విఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ టిఎన్‌జివో ఫంక్షన్ హాల్‌లో 450 మంది బిఈడి పూర్తి చేసుకున్న నిరుద్యోగ యువతి, యువకులకు టెట్ కోచింగ్ ఇవ్వడం జరిగిందని ఆయన గుర్తు చేసారు. రాబోయే పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పట్టభద్రులను నరేందర్ రెడ్డి చేతులెత్తి కోరారు. నిరుద్యోగ యువతను గతంలోని ప్రభుత్వాలు, ఎమ్మెల్సీ నేతలు పట్టించుకోలేదని, ఉన్నత విద్యలు చదివిన నిరుద్యోగి యొక్క జీవితం ఎన్ని ఒడుదుడుకులకు, ఆటుపోట్లకు గురవుతూ జీవనం కొనసాగిస్తున్నారో.. మీ బాధలు నాకు తెలుసునని, అందుకే ఎమ్మెల్సీగా ఎన్నికల బరిలో నిలిచానని,మీరంత బాసటగా నిలిస్తే, ఈ విజయం మీదేనని నరేందర్ రెడ్డి స్పష్టం చేసారు. పట్టభద్రుల పలు సంఘాల నేతలు, వందలాది మంది పట్టభద్రులు పాల్గొన్నారు.

# కమ్మేస్తున్న డంపింగ్ యార్డ్ పొగ

మొదటి పేజీ తరువాయి..

ప్రత్యేక దృష్టి సారించి తడి చెత్త పొడి చెత్త అనే వేరు వేరు బుట్టలలో వేసి పరిసరాల పరిశుభ్రత కోసం గ్రామపంచాయతీ లేదా మున్సిపాలిటీ వారి ప్రత్యేక వాహనంలో వేసి పరిసరాల పరిశుభ్రత పాటించాలని గ్రామస్థాయి అధికారులు జిల్లా స్థాయి అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని పరిశుభ్రత పాటించాలని ప్రజలకు తెలియపరుస్తున్న సూచనలు విధితమే. కాగా జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని గ్రామపంచాయతీ వారి వాహనాలు పారిశుద్ధ్య నిమిత్తం ప్రతిరోజు గ్రామంలోని అన్ని వార్డులలో తడి చెత్త పొడి చెత్త వ్యర్థాలను వాహనాలలో తరలిస్తూ ఆదర్శ పాఠశాల సమీపంలో ఉన్న డంపింగ్ యార్డ్ లో వేస్తున్నారు. ఎక్కడో గ్రామ చివరలో ఉండే డంపింగ్ యార్డు ను కొంత మంది గ్రామ నాయకుల స్వలాభం కోసం పాఠశాల సమీపంలోకి తరలించినట్లు సమాచారం. ఆదర్శ పాఠశాల హాస్టల్ సమీపంలోనే సుమారు వంద నుండి 200 మీటర్ల దూరంలోనే డంపింగ్ యార్డు కలదు. ఇట్టి డంపింగ్ యార్డులో పారిశుద్ధ కార్మికులు సంబంధిత అధికారుల ఆదేశాల మేరకు ప్రతి రోజు చెత్తను, వ్యర్థాలను తరలిస్తూ కాల్చడంతో అక్కడ నుండి వెలువడిన విష వాయువులు పొగ పాఠశాల హాస్టల్ ను చుట్టూ పరిసరాలను కమ్మేస్తూ మండల కేంద్రంలోని 11వ వార్డు, ప్రభుత్వ ఆసుపత్రి, 12వ వార్డు, అంగడి బజారు వరకు పొగ వ్యాపిస్తుండడంతో సాయంత్రం, రాత్రి సమయంలో ఎక్కువగా విస్తరించడంతో శ్వాస పీల్చుకోవడం లో ప్రజలు ఇబ్బంది పడుతూ, అనారోగ్యానికి గురవుతున్నారు. ఇట్టి విషయమై పాఠశాల సిబ్బంది మరియు గ్రామంలోని ప్రజలు ఎన్నిసార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకుండా అప్పటి వరకే మంటలు ఆర్పేస్తూ కాలం గడుపుతున్నారు. ఇలా సాయంత్రం రాత్రి వేళల్లో పొగ వ్యాపించడంతో పాఠశాల హాస్టల్ విద్యార్థులు, ప్రజలు శ్వాసకోశ వ్యాధుల బారిన పడి అనారోగ్యాలకు



గురవుతున్నామని ఇట్టి డంపింగ్ యార్డ్ ను ఇక్కడ నుండి తరలించాలని విద్యార్థులు ప్రజలు కోరుతున్నారు.డంపింగ్ యార్డ్ తరలించండి... 11వ వార్డు ప్రజలు: గ్రామంలోని అన్ని వార్డులలో నుండి చెత్తను తీసుకొచ్చి వార్డు 11వ వార్డు సమీపంలో గల డంపింగ్ యార్డ్ లో వేసి కాల్చడంతో అట్టి పొగ వార్డు అంత వ్యాపిస్తుందని తాము సాయంత్రం రాత్రి వేళల్లో బయటకుర్చోవడం, తిరగడం ఇబ్బందిగా మారిందని శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతున్నామని శ్వాస కోశ వ్యాధులకు గురవుతున్నామని ముఖ్యంగా చిన్నపిల్లలు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతూ అనారోగ్యాలకు గురవుతున్నారని ఇక్కడ నివసించడం భయంగా ఉందని భవిష్యత్తులో ఎలాంటి వ్యాధులకు గురవుతామని అనే భయాందోళనలకు గురవుతున్నామని డంపింగ్ యార్డ్ వెంటనే తరలించాలని వార్డు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ప్రమాదకరంగా డంపింగ్ యార్డ్: ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ పాఠశాల సమీపంలోని డంపింగ్ యార్డ్ ప్రమాదకరంగా ఉంది. ఇట్టి డంపింగ్ యార్డ్ ను ఇక్కడి నుంచి తరలించండి. పాఠశాల విద్యార్థులు హాస్టల్ విద్యార్థులు సిబ్బంది డంపింగ్ యార్డ్ నుండి వెలువడే విష వాయువులతో అనారోగ్యాలకు గురవుతున్నాము. ఇప్పటికే చాలాసార్లు సంబంధిత అధికారులకు పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేశామని ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకున్న దాఖలాలు లేవని తక్షణమే డంపింగ్ యార్డ్ ను ఇక్కడ నుంచి తరలించండి.

## ఉపాధ్యాయ విద్యారంగ, సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడింది

ప్రభుత్వవిప్ అడ్లూరిలక్ష్మణ్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన నాటించి ఎన్నికల హామీ మేరకు విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం కృషి చేస్తుందని రానున్న రోజుల్లో అన్ని సమస్యలను దశలవారీగా పూర్తి చేయడానికి కృషి చేస్తామని ప్రభుత్వ విప్ అట్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. స్థానిక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ టిఆర్టిఎఫ్ జగిత్యాల జిల్లా శాఖ రూపొందించిన 2025 క్యాలెండర్ ను జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ ఎం సంజయ్ కుమార్ , మున్సిపల్ చైర్ పర్సన్ అడ్వాల జ్యోతి లక్ష్మణ్ తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ సర్వ శిక్ష అభియాన్, కేజీబీవీ బోధన బోధనేతర సిబ్బంది సమస్య ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.317 జీవో బాధితుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వం నిలబడ్డదని ఒక్కొక్కటిగా అందరికీ న్యాయం చేసే రీతి లోపల ముందుకు వెళ్తున్నామని, ప్రస్తుతం మెడికల్, స్పౌజ్, మ్యూచువల్ బదిలీల అనంతరం మిగిలిన సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ ఈ ప్రభుత్వం చూపెడుతుందని వారు పేర్కొన్నారు. చివరి బాధితునికి న్యాయం జరిగే వరకూ ఈ ప్రక్రియ కొనసాగించి అందరికీ న్యాయం చేస్తామని స్థానికత అంశాన్ని న్యాయపరమైన చిక్కులు లేకుండా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని వారు పేర్కొన్నారు.జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ ఎం సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల మనుగడకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ కుబేర్ పెండింగ్ బిల్లుల క్లియరెన్స్ కు ప్రభుత్వం కృషి చేస్తుందని, నూతన ఆర్థిక సంవత్సరం వరకు బకాయిలన్నీ చెల్లించే రకంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అడ్వాల జ్యోతి లక్ష్మణ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండ శంకర్, దినేష్ కుమార్ , టిఆర్టిఎఫ్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు తుంగూరి సురేష్ , జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ గౌడ్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు నాయిని విజయానంద రావు, బొల్లె చిన్నయ్య, బెత్తి సాయి కృష్ణ , రాష్ట్ర కన్వీనర్లు దాసరి భీమయ్య, ముకేర శేఖర్ , నాయకులు ఒడెల శేఖర్, నాగేశ్వర్, అన్వర్ , గుర్రం రాజు, సమియొద్దీన్, పవన్ కుమార్, రమేష్,రవీందర్,తదితరులు పాల్గొన్నారు.



## సంక్రాంతిలోపు ఫీజు రీయంబర్స్ మెంట్ చెల్లించాలి

మొదటి పేజీ తరువాయి..

ఆదివారం కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో బండి సంజయ్ "దీన్ దయాళ్ కోచింగ్ సెంటర్" పేరిట తాను నిర్వహించిన కోచింగ్ సెంటర్ లో చదువుకుని ఉద్యోగాలు పొందిన పలువురు అభ్యర్థులను సన్మానించారు. ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన అభ్యర్థులు రాగుల నగేశ్ (జూనియర్ లెక్చరర్), అమర్ నాథ్ యాదవ్ (స్కూల్ అసిస్టెంట్), రాజశేఖర్, వెంకటేశ్ (సీఆర్పీఎఫ్), కార్తీక్, ప్రియాంక (గ్రూప్ 4) మాట్లాడుతూ "ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనేది మాతో సహా ప్రతి పేదవాడి కల అని అన్నారు..డబ్బుల్లేక కోచింగ్ తీసుకునే స్తోమత లేక ఆగిపోయిమన్నారు.ఆ సమయంలో బండి సంజయ్ మా కోసం ముందుకొచ్చి ప్రత్యేకంగా కోచింగ్ సెంటర్ ను ఏర్పాటు చేసి ఉచిత భోజన, వసతి కల్పించారన్నారు.లక్ష రూపాయల వ్యయమయ్యే కోచింగ్ ను ఉచితంగా అందించారన్నారు.బండి సంజయ్ వల్లే ఉద్యోగం సాధించామని తెలిపారు.. అనంతరం కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ హైదరాబాద్ వెళ్లి లక్షల రూపాయలు ఖర్చు చేసి కోచింగ్ తీసుకునే స్తోమత లేని నిరుద్యోగులకు ఉచితంగా శిక్షణ ఇవ్వడంవల్లే ఈరోజు ఉద్యోగాలు సాధించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందన్నారు.బిశ్వాల్ కమిటీ 2 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని ప్రకటించి 4 ఏళ్లయినా... వాటిని భర్తీ చేయలేదన్నారు.అధికారంలోకి రాగానే 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చి కాంగ్రెస్ మాట తప్పిందన్నారు..25 వేల ఉద్యోగాలకు మాత్రమే నోటిఫికేషన్ ఇచ్చి,50 వేల ఉద్యోగాలు భర్తీ చేసినట్లు గప్పాలు కొడుతోందన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంవల్ల నిరుద్యోగులు ఉద్యోగాల్లేక ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి నెలకొనడం బాధాకరమన్నారు. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం 10 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని 2022 అక్టోబర్ లో ప్రకటించారన్నారు.ఇచ్చిన మాట మేరకు ఇప్పటి వరకు 9.25 లక్షల ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు.అభ్యర్థులకు అపాయింట్ మెంట్ లెటర్లు కూడా ఇచ్చిందన్నారు.కానీ యూత్ డిక్లరేషన్ పేరిట నిరుద్యోగులకు ఇచ్చిన హామీలన్నీ కాంగ్రెస్ తుంగలో తొక్కిందన్నారు.నిరుద్యోగులకు రూ.4 వేల భృతి ఇస్తామని మాట తప్పిందన్నారు.ఒక్కో నిరుద్యోగికి రూ.48 వేలు బకాయి పడిందని చెప్పారు. 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని, లేనిపక్షంలో బీజేపీ పక్షాన తీవ్రమైన ఆందోళనలు చేసేందుకు సిద్ధమవుతోందన్నారు. దీంతోపాటు ఫీజు రీయంబర్స్ మెంట్ అందక లక్షలాది మంది విద్యార్థులు అల్లాడుతున్నారని, కాలేజీల యాజమాన్యాలు నష్టపోయి కాలేజీలు మూసుకునే దుస్థితి నెలకొందన్నారు.విద్యార్థులపై ఫీజులు కట్టాలని ఒత్తిడి తెస్తున్నారని వివరించారు.ప్రభుత్వం, కాలేజీ యాజమాన్యాల మధ్య విద్యార్థులు నలిగిపోతున్నన్నారు. "సంక్రాంతిలోపు బకాయిపడ్డ ఫీజు రీయంబర్స్ మెంట్ సొమ్మును చెల్లించాల్సిందేనని, లేనిపక్షంలో కిషన్ రెడ్డి నాయకత్వంలో విద్యార్థులు, యాజమాన్యాలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేసి ప్రభుత్వ మెడలు వంచి తీరుతామన్నారు.ట్రిపుల్ ఆర్ రోడ్డు నిర్మాణానికి సంబంధించి టెండర్లను ఆహ్వానించిన నరేంద్రమోదీ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.రాష్ట్ర ప్రజలకు కేంద్రం ఇచ్చిన సంక్రాంతి కానుక ఇది అని అన్నారు. ట్రిపుల్ ఆర్ నిర్మాణానికి దాదాపు రూ.18 వేల కోట్లు ఖర్చవుతాయని అంచనా,ఆ మొత్తాన్ని కేంద్రం భరించేందుకు సిద్ధమైందన్నారు మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్న పదేళ్లు సూపర్ ప్రధానిగా సోనియాగాంధీ కొనసాగుతూ రబ్బర్ స్టాంప్ గా మార్చిందన్నారు. అట్లాగే మన్మోహన్ సింగ్ ప్రభుత్వం ప్రజాప్రతినిధ్యం చట్టంలోని నిబంధనలను సవరిస్తూ ఆర్డినెన్స్ తీసుకొస్తే, ఆ ఆర్డినెన్స్ కాపీలను రాహుల్ గాంధీ చింపివేసి మన్మోహన్ ను దారుణంగా అవమానించారన్నారు. కానీ మన్మోహన్ సింగ్ సేవలను గుర్తించి అధికారికంగా అంత్యక్రియలు నిర్వహించి ఆయనను ఢిల్లీలోనే స్మారక స్థల్ నిర్మించేందుకు బీజేపీ సిద్ధమైందన్నారు. కానీ మాజీ ప్రధానిగా పనిచేసిన పీవీ నర్సింహారావు అంత్యక్రియలు ఢిల్లీలో నిర్వహించకుండా అవమానించిన పార్టీ కాంగ్రెస్ అని,వారికి మోదీ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక అర్హత లేనేలేదన్నారు.

## సంతోషాలతో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకుందాం

మొదటి పేజీ తరువాయి..

డిసెంబర్ 31 రాత్రి నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జిల్లా పోలీస్ యంత్రాంగం మొత్తం ముఖ్యంగా పలు పోలీస్ బృందాలతో పటిష్ట బందోబస్త్ మధ్య ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుంది. పోలీసుల ఆధ్వర్యంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోను ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీలు నిర్వహించబడుతాయని. అలాగే ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పోలీసుల సూచనలు నిబంధనలు.. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసుకునే కార్యక్రమాలు రాత్రి 12:30 గంటల వరకు పూర్తి కావాలి. తర్వాత కొనసాగిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం. టపాసులు, మైకులు ఎక్కువ సౌండ్ పెట్టి ఎవరిని ఇబ్బంది పెట్టకూడదని డీజే లు నిషేధం, వినియోగిస్తే సీజ్ చేసి, కేసులు నమోదు చేస్తాం. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారికి వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తామని, వారి వల్ల ఏదైనా ప్రమాదం చోటు చేసుకుంటే వారి సంరక్షకుల పైన కేసులు నమోదు చేస్తాం. ఈ నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసే ఎలాంటి కార్యక్రమాలు అయన సరే నిర్వాహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తు అనుమతులు తీసుకోవాలి. పై అంశాలను ఎవరైన అతిక్రమించిన, ఉల్లంఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 నంబర్‌కు సమాచారం అందించడం ద్వారా తక్షణమే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని, ఈ వేడుకలను ప్రజలు, యువత తమ ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని ఎస్పీ గారు ప్రజలకు సూచించారు. 2025 సంవత్సరంలో ప్రజలందరికీ మంచి కలగాలని ఆశిస్తూ, జిల్లా ప్రజలకు పోలీస్ శాఖ తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు.

# ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ ఆత్మహత్యతో స్వగ్రామం లింగన్నపేటలో విషాదం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఏ ఆర్ హెడ్ కానిస్టేబుల్ పండరి బాలకృష్ణ (34) ఆత్మహత్య చేసుకోవడం కానిస్టేబుల్ స్వగ్రామం గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో గురువారం విషాదం చోటు చేసుకుంది. కుటుంబీకులతో కలిసి ఆత్మహత్యాయత్నం చేసుకోవడంతో బాలకృష్ణ మృతిచెందారు. భార్య మానస, కుమారులు యశ్వంత్, అశ్విత్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ముందు సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స అందించగా, మెరుగైన వైద్యం కై హైదరాబాద్ తరలించారు. కుటుంబంతో కలిసి బాలకృష్ణ ఆత్మహత్యాయత్నం కు పాల్పడి బాలకృష్ణ మృతిచెందగా స్వగ్రామమైన లింగన్నపేటలో విషాద ఛాయలు అలుముకున్నాయి. బాలకృష్ణ మృతదేహాన్ని సాయంత్రం స్వగ్రామైన లింగన్నపేటకు తీసుకువచ్చారు. బాలకృష్ణ సిరిసిల్ల 17 బెటాలియంలో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నాడు. బాలకృష్ణ 10వ తరగతి వరకు లింగన్నపేటలో, ఇంటర్ ముస్తాబాద్, డిగ్రీ కామారెడ్డిలో చదివాడు. దాదాపు 12 సంవత్సరాల క్రితం ఏఆర్ కానిస్టేబుల్ గా బాలకృష్ణ సెలెక్ట్ అయ్యాడు. మొదట్లో ముస్తాబాద్, అక్కడి నుండి హైదరాబాదు, ఆ తదుపరి 17వ బెటాలియన్ సిరిసిల్లకు వచ్చి విధులు నిర్వహిస్తున్నాడు. బాలకృష్ణ తల్లితండ్రులు రాజు, మల్లవ్వ స్వగ్రామైన లింగన్నపేటలో ఉంటుండగా, బాలకృష్ణ తన భార్య పిల్లలతో కలిసి సిద్దిపేటలో ఉంటున్నాడు. బాలకృష్ణకు తమ్ముడు చెల్లెలు కలిగి ఉండగా, వారికి పెళ్లిళ్లు జరి గాయి. బాలకృష్ణ సిద్దిపే టలో ఇల్లు కొనగా, ఇల్లు కోసం బాలకృష్ణ పెద్ద మొత్తంలో అప్పులు చేశాడు. ఇల్లు కిస్తీలకు సంబంధించి ఈఎంఐ కట్టలేని పరిస్థితి నెలకొని ఉండి అప్పుల ఒత్తిళ్లు పెరగడంతో భార్య బిడ్డలతో అప్పుల విషయాన్ని బాలకృష్ణ తరచూ చర్చిస్తూ మనోవేదనకు గురయ్యేవాడు. ఎప్పటికైనా ఈ అప్పులు తీర్చ లేనని నిర్ణయిం చుకున్న బాలకృష్ణ కుటుంబం ఆత్మహత్య యత్నానికి పాల్పడినట్లుగా భావి



స్తున్నారు. బాలకృష్ణ అక్కడే మృతిచెందగా, భార్య, ఇద్దరు కుమారులను మెరుగైన చికిత్స కై హైదరాబాద్ కు తరలించారు. బాలకృష్ణ మృతదేహం స్వగ్రామం చేరుకోవడంతోనే బంధువులు, స్నేహితులు కంట తడి పెట్టారు. బెహరాన్ లో ఉన్న తమ్ముడు కోసం..ఆత్మహత్య చేసుకున్న ఏ ఆర్ హెడ్ కానిస్టేబుల్ బాలకృష్ణ మృతదేహాన్ని తమ్ముడు రాము వచ్చేవరకు ఉంచనున్నారు. రాము ఉపాధి కోసం బెహరాన్ లో ఉంటున్నాడు. అన్న మరణ వార్త తెలిసి తమ్ముడు బెహరాన్ నుంచి బయలుదేరాడు. తమ్ముడు సోమవారం స్వగ్రామానికి వచ్చేవరకు బాలకృష్ణ మృతదేహాన్ని శవపేటిక లో భద్రపరిచారు. బాలకృష్ణ దహన సంస్కారాలు తమ్ముడు వచ్చిన అనంతరం జరగనున్నాయి. బాలకృష్ణ ఆత్మహత్య చేసుకుని మృతి చెందడం, భార్యా బిడ్డలు హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండడం గ్రామంలో విషాదఛాయలు చోటు చేసుకున్నాయి. విషయం తెలిసి మృతదేహాన్ని చూసేందుకు వచ్చిన వారంతా కన్నీటి పర్యంతం మవుతున్నారు.

# బేగంపేట పోస్ట్ ఆఫీస్ చీటింగ్ కేసులో నిందితురాలు అరెస్ట్

ప్రభాతవార్త, రామగిరి:

బేగంపేట బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ గా పని చేస్తున్నటువంటి రత్నాపూర్ గ్రామానికి చెందిన మండే హేమ ఆర్/ఓ రవికుమార్ అను నామే గత కొన్ని రోజులుగా అకౌంట్ దారులకు సంబంధించిన డబ్బులను వారి యొక్క ఖాతాలలో జమ చేయకుండా తన సొంత అవసరాలకు వాడుకోవడం, అదేవిధంగా ఫిక్స్డ్ డిపాజిట్ లకు సంబంధించి అకౌంట్ హోల్డర్ల దగ్గర డబ్బులు తీసుకుని వాళ్లకు దొంగ పాస్ పుస్తకాలు జారీ చేయడం జరిగింది. అది గుర్తించిన సంబంధిత అధికారులు విచారణ చేపట్టి ఆమె 46మంది బాధితుల దగ్గర అందాదా 35 లక్షల రూపాయలు దుర్వినియోగం చేసినట్లుగా గుర్తించారు. ఈ విషయమై ఇన్స్పెక్టర్ ఆఫ్ పోస్ట్ ఆఫీస్ ,గోదావరిఖని డివిజన్ శ్రీనాథ్ రెడ్డి గారు పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టి శనివారం సాయంత్రం మంథని సీఐ రాజు, రామగిరి ఎస్సై చంద్రకుమార్ లు నిందితురాలు మండ హేమను రత్నాపూర్ గ్రామంలోని ఆమె ఇంటి వద్ద అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టగా న్యాయస్థానం 14 రోజుల పాటు జ్యుడీషియల్ రిమాండ్ విధించడం జరిగింది. ఈ సందర్భంగా మంథని సిఐ మాట్లాడుతూ త్వరితగతిన విచారణ పూర్తి చేసి ఆమెకు సహకరించిన మిగతా వారిని కూడా త్వరలో అరెస్టు చేస్తామని తెలిపారు.

## పోలీసులపై దూసుగా ప్రవర్తించిన వ్యక్తులపై కేసు నమోదు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణంలోని బాంబే షాపింగ్ మాల్ పక్కన గల ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ లో పనిచేస్తున్న సిబ్బంది పై ఈనెల 27 తేదీ రాత్రి దాడి చేస్తున్నారనే సమాచారం పై అక్కడికి వెళ్ళిన బ్లూ కోల్ట్ సిబ్బంది అయిన కానిస్టేబుళ్లు లు రాకేశ్ మరియు హోమ్ గార్డ్ విజయ్ కుమార్ లు అక్కడికి వెళ్ళగా వారి పై దురుసుగా ప్రవర్తించి మరియు బంక్ సిబ్బంది పై దాడి చేసిన నిందితులైన బోతుకాని శేఖర్, తుమ్మల గంగారాం ల పై రెండు కేసులు నమోదు చేయనడం జరిగింది, అవి బంక్ సిబ్బంది దాడి కేసు ఒకటి ప్రభుత్వ ఉద్యోగి విధులకు ఆటంకం కలిగించి వారిపై కూడా దాడి చేసిన మరో కేసు ఇట్టి సంఘటన పై ఎటువంటి రాజకీయ ఒత్తిడిలకు తావు లేకుండా నేరం చేసిన పైన తెలిపిన నింధితులపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఇట్టి సంఘటన పై సోషల్ మీడియాలో వస్తున్న వదంతులను ఎవరు నమ్మవద్దని, ఎవరైన వాస్తవాలు తెలుసుకోకుండా తప్పుడు ప్రచారం చేస్తే వారిపైన చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడును.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ఇనుగుర్తి,డిసెంబర్ 29, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల 1980..81బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంను మండల కేంద్రంలో నిర్వహించుకున్నారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు అందరూ 43మంది విద్యార్థుల వారు విద్యార్ది దశలోని మధురమైన జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనంతరం వేదికపై గురువులనను సన్మానించారు.సమావేశంలో బాగంగా పూర్వ విద్యార్థులు మృతులైన తన బాల్య మిత్రులను,మృతులైన చదువు చెప్పిన గురువులను స్మరించుకుని సంతాపం వ్యక్తం చేసి, నివాళ్ళర్పించారు. పూర్వ విద్యార్థులు కన్నా వెంకటనారాయణ, వద్దిరాజు దేవేందర్,బైరు బాలయ్య,గుజ్జునూరి బాబురావు,బైరు నర్సయ్య,పోలోజు వ్యాకరణచారీ,బత్తెం సోమయ్య, తాళ్ళపల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఒంటరితనం భరించలేక వివాహిత ఆత్మహత్య

చొప్పదండి, ప్రభాతవార్త :

చొప్పదండి పట్టణంలోని బీసీ కాలనీకి చెందిన సుంకేపల్లి శంకరమ్మ ఒంటరితనం భరించలేక ఉరివేసుకొనిఆత్మహత్యకు పాల్పడిందని చొప్పదండి ఎస్ఐ గొల్లపల్లి అనూష తెలిపారు పోలీసులు అందించిన వివరాల ప్రకారం సుంకేపల్లి శంకరమ్మ కుఒక కొడుకు ఒక బిడ్డ ఇరువురికి వివాహాలు జరిగినవి కొడుకు కరీంనగర్ లోఉద్యోగం చేస్తున్నాడు కూతురు గోదావరిఖనిలో ఉంటుంది మృతురాలు శంకరమ్మ భర్త శంకరయ్య కూడా కరీంనగర్లో కొడుకు వద్ద ఉంటూ ఒక హాస్టల్లో వాచ్మెన్ గా పనిచేస్తున్నాడు శంకరమ్మ ఒక్కతే చొప్పదండిలో ఉంటుంది ఒంటరితనంతోపాటు ఆరోగ్య సమస్యలు కూడా తోడవడంతో జీవితం పైన విరక్తి చెంది ఇంట్లో ఎవరు లేని సమయంలో చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది సాయంత్రం ఇంటికి తన కొడుకు సంతోష్ అతని బావమరిది రాజ్ కుమార్ వచ్చి చూడగా ఇంటిలో తలుపులు మూసి ఉన్నవి తన తల్లిని ఎంతపిలిచినా కూడా తలుపులు తీయకపోయేసరికి అనుమానంతో కిటికీలో నుండి చూడగా రేకుల షెడ్డు రాడుకి చీరతో ఆత్మహత్య చేసుకున్న తన తల్లిని చూసి పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిపారు. సంఘటనపై మృతురాలి కొడుకు సుంకేపల్లి సందీప్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## దమ్మక్కపేట పోచమ్మ దేవాలయంలో చోరీ

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని దమ్మక్కపేటలోని పోచమ్మ దేవాలయంలో శనివారం రాత్రి చోరి జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ సంఘటనలో సుమారు 1.50 రూపాయల విలువ గల వస్తువులు చోరీ అయినట్లు వారు తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## గేదెను ఢీకొని గిరిజన యువకుడి మృతి

**- గేదె మృతి - గుండారంలో విషాదం**

ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 29 :

ప్రభాతవార్త ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపురం గ్రామ శివారులోని గొర్రె మేకల సంత సమీపంలో కామారెడ్డి సిరిసిల్ల ప్రధాన రహదారిపై శనివారం రాత్రి పది గంటల ప్రాంతంలో ద్విచక్ర వాహనంతో గేదెను ఢీకొని ఎల్లారెడ్డిపేట మండలం గుండారం గ్రామానికి చెందిన భూక్య నరేష్ (33) అనే గిరిజన యువకుడు అక్కడికక్కడే మరణించాడు, ఈ సంఘటనలో గేదె కూడా అక్కడికక్కడే మరణిం చింది. నరేష్ గుండారం గ్రామం నుంచి ద్విచక్ర వాహనంపై శనివారం సాయంత్రం సిరిసిల్ల వెళ్లి రాత్రి 10 గంటల ప్రాంతంలో సిరిసిల్ల నుండి గుండారం గ్రామానికి తిరిగి వస్తుండగా వెంకటాపూర్ గ్రామ సమీపంలోని గొర్రె మేకల సంత సమీపంలో కామారెడ్డి సిరిసిల్ల ప్రధాన రహదారి పై గేదెను ద్విచక్ర వాహనంతో ఢీకొట్టాడు, ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిన నరేష్ అనే గిరిజన యువకుడు అక్కడికక్కడే మరణించాడు, ద్విచక్ర వాహనం ఢీకొనడంతో తీవ్రంగా గాయపడిన గేదె కూడా అక్కడికక్కడే మరణించింది, మృతుడికి తండ్రి శంకర్ తల్లి సునిత అన్న రవి లున్నారు.ఎల్లారెడ్డిపేట ఎస్సై రమాకాంత్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు , నరేష్ మృతదేహాన్ని పోలీసులు సంఘటన స్థలం నుండి సిరిసిల్ల ఏరియా ఆస్పత్రిలోని మార్చురికి రాత్రికి రాత్రే తరలించారు మార్చురి వద్ద నరేష్ ను గుర్తు చేసుకుంటూ తండ్రి శంకర్ తల్లి సునీత అన్న రవి సన్నహిత మిత్రుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోతు రాజు నాయక్ తో పాటు మృతుడి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు గ్రామస్తులు శోకసముద్రమయ్యారు దీంతో గుండారం గ్రామంలో విషాదం చోటుచేసుకుంది,

## నిర్లక్ష్య వైద్యంతో మహిళ మృతికి కారణం అయిన ఆర్ఎంపి అరెస్ట్

**-రిమాండ్ కి తరలింపు**

**-ఆర్ఎంపిలు తెలిసి తెలియని వైద్యంతో ప్రజల ప్రాణాలకు హానికలిగిస్తే క్రిమినల్ కేసులు తప్పవు**

**-ప్రజలు అనారోగ్యంతో ఉన్నపుడు కనీస వైద్యం తెలియని ఆర్ఎంపిల వద్దకు వెళ్లి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు**

సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి.

ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 29, ప్రభాతవార్త

ఎల్లారెడ్డిపేట మండలం సముద్రలింగపూర్ తుర్కషి కాలానికి చెందిన మహిళ మరణానికి కారణం అయిన ఆర్ఎంపి జజ్జరి దేవేందర్ ని అరెస్ట్ చేసి రిమండ్ కి తరలించడం జరిగిందని సిరిసిల్ల డిఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ..... ఎల్లారెడ్డిపేట్ మండలం



తుర్కు కాసి కాలనీ, సముద్ర లింగాపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ ఖాసింబి, వయసు 30 సంవత్సరాలు అనే మహిళకు 26 12 2024 రోజున జ్వరం రాగా తిమ్మాపూర్ గ్రామంలోని ఆర్ఎంపీ డాక్టర్ అయిన జజ్జరి దేవేందర్ వద్దకు వెళ్లగా ఆర్ఎంపి దేవేందర్ ఖాసింబిని పరిశీలించి ఇంజక్షన్లు ఇచ్చి మందులు ఇవ్వగా మరునాడు జ్వరం తగ్గకపోయేసరికి మరల దేవేందర్ వద్దకు తీసుకొని వెళ్లగా ఖాసింబికి గ్లూకోజ్ లు పెట్టగా ఖాసీంబి స్పృహ కోల్పోగా బంధువులు ఎల్లారెడ్డిపేటలోని అశ్విని హాస్పిటల్‌కి తీసుకెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ 28 12 2024 రోజున మరణించినదని డాక్టర్లు తెలిపిగా,ఖాసింబి భర్త అయినమహమ్మద్ అజీమ్ ఆర్ఎంపి నిర్లక్ష్యం మేరకు తన భార్య చనిపోయిందని ఎల్లారెడ్డిపేట్ పోలీస్ స్టేట్జిన్ లో పిర్యాదు చేయగా ఎల్లారెడ్డిపేట్ ఎస్.ఐ రమాకాంత్ కేసు నమోదు చేయాగ,ఎల్లారెడ్డిపేట్ సి.ఐ శ్రీనివాస్ దర్యాప్తు చేసి ఆర్ఎంపి దేవేందర్ ని అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించడం జరిగిందని డిఎస్పీ గారు తెలిపారు.ప్రజలకు విజ్ఞప్తి... ప్రజలు అనారోగ్యంతో ఉన్నపుడు కనీస వైద్య తెలియని ఆర్ఎంపిల వద్దకు వెళ్లి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని, ప్రభుత్వ వైద్య సదుపాయాలు, అర్హత కలిగిన వైద్యలను మాత్రమే సంప్రదించాలన్నారు.జిల్లాలో ఉన్న ఆర్ఎంపి లు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలే తప్ప క్లినిక్ ల పేరుతో తెలిసి తెలియని వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలు మీదకు తీసుకవస్తే చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగిందని ఈ సందర్భంగా డిఎస్పీ గారు హెచ్చరించారు

# డిసెంబర్ 31 వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి

సిఐ సురేష్ బాబు



కోరుట్ల, ప్రభాతవార్త: కోరుట్ల సర్కిల్ పరిధిలో ప్రజలంతా డిసెంబర్ 31 వేడు కలను ప్రశాం తంగా జరుపు కోవా లని కోరుట్ల సీఐ సురేష్ బాబు అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ప్రశాంత వాతావరణంలో కుటుంబ సభ్యులతో కలిసి చట్టాలను అతిక్రమించకుండా వేడుకలు నిర్వహిం చుకోవాలన్నారు. పట్ట ణంలో అడుగడు గున డిసెంబర్ 31న డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వ హించి కేసులు నమోదు చేస్తామన్నారు. ముఖ్యంగా యువత చట్టాన్ని చేతిలోకి తీసుకొని దాడులకు పాల్పడితే వారిపై రౌడీ షీట్ ఓపెన్ చేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. రహదారులపై కేకులు కట్ చేయడం, బాణాసంచా కాల్చడం నిషేధం అన్నారు. శాంతి భద్రతకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముందుగా కోరుట్ల సర్కిల్ పరిధిలోని ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నా మన్నారు. ఈ నూతన సంవత్సరం ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకుం టున్నామన్నారు. ఈ సమావేశంలో కోరుట్ల ఎస్సై శ్రీకాంత్, మేడిపల్లి ఎస్సై శ్యామ్ రాజ్ కథలాపూర్ ఎస్సై నవీన్ కుమార్ పాల్గొన్నారు.

## మావో తిరుపతి కుటుంబానికి కౌన్సిలింగ్

కోరుట్ల, ప్రభాతవార్త:



పట్టణంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన తిప్పిరి తిరుపతి గత కొద్ది సంవత్సరాల క్రితం దళంలో చేరగా వారి కుటుంబ సభ్యులకు డీఎస్పీ రాములు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా డిఎస్పి రాములు మాట్లాడుతూ దళంలో చేరిన తిరుపతి తిరిగి జనజీవన స్రవంతిలో కలవాలని కుటుంబ సభ్యులకు సూచించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు నిత్యవసర వస్తువులు అందజేశారు. డీఎస్పీ వెంట కోరుట్ల సీఐ సురేష్ బాబు, ఎస్ ఐ శ్రీకాంత్ ఉన్నారు.

## అయ్యప్ప ఆలయ అభివృద్ధి కొరకు విరాళం

ధర్మారం ప్రభాతవార్త :



పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండలం హరిహర సుత అయ్యప్ప స్వామి ఆలయ వ్యవస్థాపకుడు, తాటి పెల్లి ఈశ్వర్ గురు స్వామి, ఆధ్వర్యంలో రెడ్డి లక్ష్మీ సునీత శివ వెంకట సత్యనారాయణ దంపతులు ధర్మారం జాని గురుస్వామి చేతుల మీదుగా అయ్యప్ప స్వామి ఆలయం డెవలప్మెంట్ కోసం ఒక లక్ష రూపాయలు విరాళము, అందజేయడం జరిగినది

## ఎల్ ఐ సి క్యాలెండర్ ఆవిష్కరణ

ఎండపల్లి ప్రభాతవార్త:



మండలంలోని చెర్లపల్లి గ్రామంలో నాయకులు, గ్రామస్తులు యువత సహకారంతో గ్రామపంచాయతీ,కార్యాలయం ముందు 2025 నూతన సంవత్సర (లైఫ్ ఇన్సూరెన్స్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా) ఎల్ఐసి క్యాలెండర్ ను ఆవిష్కరించారు, ఈ సందర్భంగా, ప్రొఫెషనల్ లైఫ్ హెల్త్ ఇన్సూరెన్స్ అడ్వైజర్, ఎల్ఐసి ఏజెంట్ శ్రీనివాస్ మాట్లాడుతూ, ఎల్ఐసి అనేది ఇన్సూరెన్స్ రంగంలోనే అగ్రగామిగా ఉన్న ప్రజల నమ్మకమైన సంస్థ అని, ఆసక్తి ఉన్న ప్రజలు ఎల్ఐసి లో బీమా చేయండి ధీమాగా ఉండండి, అని కోరారు, ఈ కార్యక్రమంలో ,రాష్ట్ర నాయకులు,చుక్క శంకర్ రావు,పడిదేం మొగిలి,యువత గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహా లింగార్చన

ధర్మపురి ప్రభాతవార్త: మాస శివరాత్రి పర్వదిన సందర్భంగా ధర్మపురి క్షేత్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం అర్చకులు, వేద పండితులు



మహాలింగార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఉదయం వేళలో శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పంచదశ ఆవరణ పూజ, హారతి ,మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక భక్తులతోపాటు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంతో పాటు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు.




## పల్లె ప్రకృతి వనం సందర్శన

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో గల పల్లె ప్రకృతి వనాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువాడి కృష్ణారావు సందర్శించారు. గ్రామాన్ని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈరోజు సందర్శించారు. గ్రామంలోని పల్లె ప్రకృతి వనంలో అపరిశుభ్ర వాతావరణం నెలకొన్నదని వెంటనే శుభ్రపరిచలని అధికారులను కోరారు. గ్రామంలోని ప్రజలు, మహిళలు తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించాలని కృష్ణారావును కోరడంతో మంజూరికి కృషి చేస్తానన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించేలా చూస్తామని ప్రభుత్వ పథకాలన్నీ కూడా నిజమైన పేదలకు అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు బోయినపల్లి సత్యనారాయణ రావు, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ, కోరుట్ల నియోజకవర్గం యువజన కాంగ్రెస్ నాయకులు ఏలేటి మహిపాల్ రెడ్డి, నేమూరి భూమయ్య, రమేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



స్వేచ్ఛ సాహిత్య సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో కోరుట్లలో విలీన గ్రామమైన ఏకిన్ పూర్ లో సురేఖ నర్సింగ్ హోమ్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు ఏం. సోమేశ్వర్, ఎం శ్రీకాంత్ లు సుమారు 100 మంది రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం వల్ల పేద ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రాస భూమయ్య, ఉపాధ్యక్షుడు రుద్ర నాగరాజు, నాయకులు కాశిరెడ్డి మోహన్ రెడ్డి, అరికంటి సాగర్, అంబటి కర్ణాకర్, చిట్యాల శంకర్ పురుషోత్తం, మురళి, శ్రీనివాస్, జలంధర్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు

గొల్లపల్లి ప్రభాతవార్త :



గొల్లపల్లి మండలంలోని మల్లన్న పేటలో నిర్వహిస్తున్న మల్లికార్జున (దొంగ మల్లన్న) స్వామి జాతర ఉత్సవాలు ఆదివారంతో ముగిశాయి. ఈనెల ఆరవ తేదీ నుండి ప్రారంభమైన దొంగ మల్లన్న జాతర ఉత్సవాలు 7 వారాలపాటు ఘనంగా జరిగాయి ఉత్సవాలలో పెద్ద ఎత్తున భక్తులు వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చి బోనంకుండలో కొత్త బియ్యం బెల్లం తో వండి ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేసి స్వామివారికి నైవేద్యం సమర్పిం చారు.స్వామివారికి తల వెంట్రుకలు, నిలువెత్తు బెల్లం (బంగారం),ఆలయ ప్రాంగణంలో పట్నం వేయించి మొక్కులు చెల్లించుకున్నారు. చివరి రోజు ఆదివారం రోజున టికెట్ల ద్వారా ఆలయానికి 39వేల ఆదాయం వచ్చిందని ఏడువారాలపాటు ఎంతో ఘనంగా నిర్వహించిన ఉత్సవాలలో భక్తులు హుండీలలో వేసిన డబ్బులు జనవరి ఒకటవ తేదీన ఉదయం 10 గంటల నుండి ఆలయ మండపంలో లెక్కించడం జరుగుతుందని ఆలయ ఫౌండర్ ట్రస్ట్ కొండూరు శాంతయ్య, ఈవో విక్రం గౌడ్ తెలిపారు. జాతర ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గొల్లపల్లి ఎస్సై చిర్ర సతీష్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు, భక్తులకు ఇబ్బందులు కలుగకుండా గ్రామపంచాయతీ సిబ్బంది,ఆరోగ్య సిబ్బంది ఇతర శాఖల సిబ్బంది సేవలందించారు

## దమ్మన్నపేట గ్రామానికి చేరిన మృతదేహం

మేడిపల్లి, ప్రభాతవార్త:



మేడిపల్లి మండలంలోని దమ్మన్నపేట గ్రామానికి చెందిన శేరు ఎర్రయ్య అలియాస్ ఎర్రన్న గల్ఫ్ దేశమైన దుబాయ్ ఫూజీరా సమీపంలోని కుర్ ఫాఖాన్ వద్ద గుట్ట బస్ దిగుతుండగా ప్రమా దవశాత్తు బోల్తా పడి మృతి చెందాడు. ఎర్రన్న మృతదేహం ఆదివారం రాత్రి దమ్మన్నపేట గ్రామానికి చేరుకుంది. దీంతో ఎర్ర నా కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు కన్నీరు మున్నీరుగా విలపించారు. కుటుంబ సభ్యుల పోషణ పొట్టకూటి కోసం పరాయి దేశాలకు వెళ్లి నిర్జీవంగా రావడంలో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# ఉపాధ్యాయ విద్యారంగ, సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి

### పభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:







తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన నాటించి ఎన్నికల హామీ మేరకు విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం కృషి చేస్తుందని రానున్న రోజుల్లో అన్ని సమస్యలను దశలవారీగా పూర్తి చేయడానికి కృషి చేస్తామని ప్రభుత్వ విప్ అట్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. స్థానిక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ టిఆర్టిఎఫ్ జగిత్యాల జిల్లా శాఖ రూపొందించిన 2025 క్యాలెండర్ ను జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ ఎం సంజయ్ కుమార్ , మున్సిపల్ చైర్ పర్సన్ అడ్వాల జ్యోతి లక్ష్మణ్ తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ సర్వ శిక్ష అభియాన్, కేజీబీవీ బోధన బోధనేతర సిబ్బంది సమస్య ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. 317 జీవో బాధితుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వం నిలబడ్డదని ఒక్కొక్కటిగా అందరికీ న్యాయం చేసే రీతి లోపల ముందుకు వెళ్తున్నామని, ప్రస్తుతం మెడికల్, స్పౌజ్, మ్యూచువల్ బదిలీల అనంతరం మిగిలిన సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ ఈ ప్రభుత్వం చూపెడుతుందని వారు పేర్కొన్నారు. చివరి బాధితునికి న్యాయం జరిగే వరకూ ఈ ప్రక్రియ కొనసాగించి అందరికీ న్యాయం చేస్తామని స్థానికత అంశాన్ని న్యాయపరమైన చిక్కులు లేకుండా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని వారు పేర్కొన్నారు. జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ ఎం సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల మనుగడకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కుబేర్ పెండింగ్ బిల్లుల క్లియరెన్స్ కు ప్రభుత్వం కృషి చేస్తుందని, నూతన ఆర్థిక సంవత్సరం వరకు బకాయిలన్నీ చెల్లించే రకంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అడ్వాల జ్యోతి లక్ష్మణ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండ శంకర్, దినేష్ కుమార్, టిఆర్టిఎఫ్ జగి త్యాల జిల్లా శాఖ అధ్యక్షులు తుంగూరి సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాయిని విజయానంద రావు, బొల్లె చిన్నయ్య, బెతి సాయి కృష్ణ, రాష్ట్ర కన్వీనర్లు దాసరి భీమయ్య, ముకేర శేఖర్ , నాయకులు ఓదెల శేఖర్, నాగేశ్వర్, అన్వర్ , గుర్రం రాజు, సమీయోద్దీన్, పవన్ కుమార్, రమేష్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# టీచర్స్ భవన్ మిగులు పనులు మంజూరుకి కృషి

### పిఆర్టియు టిఎస్ క్యాలెండర్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల్ పట్టణ అభివృద్ధికి 100 కోట్లతో రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినమని అవి మంజూరు కాగానే అసంపూర్తిగా ఉన్న టీచర్స్ భవన్ కాంపౌండ్ వాల్ మిగతా పనులు పూర్తి చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనందరావు యాల్ల అమర్నాథ్ రెడ్డి అధ్యక్షతన ఆదివారం జరిగిన పిఆర్టియు టిఎస్ 2025 క్యాలెండర్ ఆవిష్కరణలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ శాసనమండలి సభ్యులు సుధాకర్ రెడ్డి గారు మంజూరు చేసిన టీచర్స్ భవన్ మిగులు పనులు పూర్తి చేస్తానని విద్యాభివృద్ధి కోసం జగిత్యాల జిల్లాకు కేంద్రీయ విద్యాలయం మరియు ఏకలవ్య పాఠశాల త్వరలోనే మంజూరు కాబోతున్నాయని వారన్నారు రాష్ట్రంలో అతిపెద్ద ఉపాధ్యాయ సంఘం అయినా పిఆర్టియు టీఎస్ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి శాసనమండలి ఎన్నికల్లో మిగతా సంఘాలను కలుపుకొని పోటీ చేయాలని వారన్నారు జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అడ్వాల జ్యోతి మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారానికి శాసనసభ్యులు రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించి సమస్యలు పరిష్కరించాలని వారి కోరారు ఈ కార్యక్రమంలో పిఆర్టియు టిఎస్ శాసనమండలి అధికార అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గత కొంత కాలంగా పెండింగ్ లో ఉన్న జిపిఎఫ్ సరెండర్ మెడికల్ బిల్లుల మంజూరు చేపిస్తాని సిపిఎస్ రద్దు కొరకు ప్రయత్నిస్తాను 20 రోజులు నుండి



సమ్మె చేస్తున్న సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్య పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నామని వారన్నారు అనంతరం శాసనసభ్యులు 2025 క్యాలెండర్ ఆవిష్కరించారు అనంతరం ఈ మాసంలో పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులను శాసన సభ్యులు సన్మానించారు శాసనసభ్యులను మున్సి పల్ చైర్ పర్సన్ ను పి ఆర్ సి టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ సన్మానించారు ఈ కార్యక్రమంలో 2025 క్యాలెండర్ దాత ప్రవీణ్ చంద్ర మహిళా సభ్యులు జమున శశికళ అనిత చందన ప్రశాంతి శ్రీదేవి మండల జిల్లా రాష్ట్ర బాధ్యులు పాల్గొన్నారు

## మల్లన్న స్వామిని దర్శించుకున్న మున్సిపల్ చైర్ పర్సన్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం మల్లన్న పేట గ్రామంలో జరుగుతున్న దొంగ మల్లన్న స్వామి వారి జాతర సందర్భంగా స్వామివారిని ఆదివారం జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ దర్శించుకున్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వారికి అర్చకులు స్వామి వారి చిత్రపటంతో పాటు, శేష వస్త్రం, ప్రసాదాలు అందించారు.

## ఎల్లమ్మను దర్శించుకున్న మాజీ మంత్రి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



మాజీ మంత్రి గోడిశెల రాజేశం గౌడ్ ఆదివారం సిరిసిల్ల ఎల్లమ్మ దేవాలయం లో కుటుంబ సమేతంగా. బ్యాండ్మేళ్ల డప్పు సప్పుడ్ల ఆట పాటలతో ఘనంగా ఎల్లమ్మ పట్నాలు వేసి ప్రత్యేక పూజలు చేసారు ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ .సిరిసిల్ల గ్రంధాలయ ఛైర్మెన్. నాగుల సత్యనారాయణ గౌడ్ జిల్లా గౌడ సంఘ నాయకులు. మల్యాల మాజీ జెడ్పీటీసీ రాంమోహన్ రావు ప్రముఖ వ్యాపార వేత్త గుడాల రాజేశం గౌడ్ మాజీ సార్పంచ్ మూల సుమలత శ్రీనివాస్ గౌడ్ స్థానిక బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# జగిత్యాల వార్త

## డ్రైవర్ కుటుంబానికి రూ.18వేల ఆర్థిక సహాయం

రాయికల్ ప్రభాతవార్త :



మండలంలోని బోర్నపల్లి గ్రామానికి చెందిన జంగిలి సుదర్శన్(40) ప్రైవేట్ పాఠశాల వాహనం నడిపి కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. కాగా ఈ నెల 3న మల్లాపూర్ మండలం రేగుంట సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. వైద్యులు పరీక్షలు నిర్వహించి తుంటి ఎముక వద్ద బాల్ దెబ్బతినడంతో శస్త్ర చికిత్స చేశారు. ఆరు నెలలు పూర్తి విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించారు. డ్రైవర్ కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోందని తెలుసుకున్న పట్టణంలోని ప్రగతి హై స్కూల్ లో 20022003 సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న మిత్రబృందం, ఐ కేర్ ఫౌండేషన్ (ఎన్జీవో) సభ్యులు ఆదివారం సుదర్శన్ కు రూ.18 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ...మానవ సేవే...మాధవ సేవ అని మనసున్న మారాజులు.. స్పందించే దాతలు నేరుగా డ్రైవర్ సుదర్శన్ 9573967770 ను సంప్రదించి ఆర్థిక సహాయాన్ని అందించాలని కోరారు.

## టీపీయుఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



2025 సంవత్సరం గాను నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఆదివారం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం బాధ్యులు ఉపాధ్యాయ విద్యా రంగ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లినప్పుడు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ 317 బివో విషయంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం గత రెండు సంవత్సరాల నుండి పోరాడుతూ ప్రాతినిధ్యం చేస్తూ ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి ,నా దృష్టికి తీసుకు రావడం జరిగింది. ప్రభుత్వం సమస్య సాధనకై ముందుకు వెళ్లడం జరుగుతుంది ఉపాధ్యాయ ఉద్యోగ ఆర్థికమైన సమస్యలను త్వరలోనే పరిష్కారం చూపుతామని తెలిపారు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం టిపియూఎస్ జాతీయ భావజాలంతో, మన సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా క్యాలెండర్ రూపొందించారని, గత 20 సంవత్సరాలు నాకు సంఘంతో సంఘ సభ్యులతో అవి నా బావ సంబంధం కలిగి ఉన్నానని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా శాఖ అధ్యక్షులు బోనగిరి దేవయ్య ప్రధాన కార్యదర్శి బోయిని పెల్లి ప్రసాదరావు రాష్ట్ర బాధ్యులు ఐల్నేని నరేందర్ రావు వి రాజశేఖర్ రొట్టె శ్రీనివాస్ ఈ రాజేంద్రప్రసాద్ డాక్టర్ ప్రవీణ్ చంద్ర పద్మాలయ దంత వైద్యులు, మల్యాల ఎంఈఓ జయసింహారావు జిల్లా బాధ్యులు ,20 మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సంఘ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు .

# విద్యుత్ బిల్లుల చెల్లింపులో వెల్లుల్ల అన్నదాతల ఆదర్శం

**-విద్యుత్ ఎస్ ఈ శాలియా నాయక్**

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



వ్యవసాయ పంపుసెట్లకు సంబంధించిన విద్యుత్ బిల్లుల చెల్లింపులో వెల్లుల్ల గ్రామ అన్నదాతలు ఆదర్శంగా నిలిచారని జగిత్యాల జిల్లా విద్యుత్ ఎస్ ఈ శాలియా నాయక్ అన్నారు.మెటుపల్లి మండలం లోని వెల్లుల్ల గ్రామంలో రైతు వేదికలో,గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన పొలం బాట కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ ఈ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..రైతులకు సంబంధించిన ఒక ట్రాన్స్ఫార్మర్ పై ఉన్న 20 పంపు సెట్ ల బిల్లులు వసూలు చేయాలంటేనే ఎంతో కష్టం.. కానీ.. వెల్లుల్ల గ్రామ రైతులు వంద శాతం ఒకే రోజు తమ 1340 వ్యవసాయ కనెక్షన్ల కస్టమర్ చార్జీలు రూ.4.20 లక్షలు చెల్లించి జిల్లాలో ఆదర్శంగా నిలిచారని తెలిపారు. గత 20 ఏళ్లుగా ఈ గ్రామంలో ఇదే ఆనవాయితీ కొనసాగిస్తున్నారని అన్నారు. విద్యుత్ సంస్థ చేపట్టే ప్రతి కార్యక్రమం రైతు శ్రేయస్సు ను దృష్టి లో పెట్టుకొని చేస్తుంటామని, రాబోయే వేసవి దృష్ట్యా కార్యాచరణ ప్రణాళిక రూపొందించి నాణ్యమైన విద్యుత్ సరఫరాకు అదనపు ట్రాన్స్ఫార్మర్లు, సబ్ స్టేషన్లలో సామర్థం పెంపుదల, ప్రత్యామ్నాయ 33 కెవి అంతర్గత లైన్ల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. జిల్లాలో మొత్తం 21 ఇంటర్ లింక్ లైన్ లు రూ .13 కోట్లతో మంజూరు అయ్యాయని ,అందులో మెటుపల్లి సబ్ డివిజన్ లో 5 పూర్తయ్యే దశలో ఉన్నాయని పేర్కొన్నారు. వాటి ఫలితాలు భవిష్యత్తులో అద్భుతంగా ఉంటాయని, నిరంతర విద్యుత్ సరఫరా కొరకు ఈ నెట్వర్క్ బలోపేతం ఒక దిక్సూచి గా నిలుస్తుందని అన్నారు. ఒకే రోజు నూరు శాతం బిల్లులు చెల్లించి, గతంలో 700 కెపాసిటర్ లు స్వచ్ఛందంగా అమర్చుకుని విద్యుత్ సంస్థకు సహరించిన వెల్లుల్ల రైతులను ఎస్ ఈ అభినందించారు. పొలం బాట.. వెల్లుల్ల గ్రామంలో రైతులు నాట్లు వేసే ముమ్మర దశలో ఉండగా..ఎస్ ఈ శాలియా నాయక్ మార్గమధ్యంలో పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ.. జగిత్యాల జిల్లా లో విద్యుత్ ప్రమాదాలను రాబోయే 3 నెలల్లో జీరో స్థాయికి తగ్గించడానికి ప్రతీ అధికారి, సిబ్బంది నిబద్ధతతో కృషి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా రైతులు ట్రాన్స్ఫార్మర్ లపై ఫ్యూజ్ లు వేయడం చేయరాదని, మోటారు కు ఐరన్ బాక్స్ స్థానంలో ఫైబర్ బాక్స్ అమర్చుకోవాలని, వన్యప్రాణుల నుండి పంటల రక్షణకు విద్యుత్ కంచెలు ఏర్పాటు చేయవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో మెటుపల్లి ఏడీఈ మనోహర్, రూరల్ ఏఈ అజయ్, సబ్ ఇంజినీర్లు నవీన్, అభినయ్, రమేష్, సిబ్బంది నరహరి, జలపతి, శివ, రైతు నాయకులు, మురళీధర్, రాజరెడ్డి, శ్రీధర్,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్య వైద్యంతో మహిళ మృతికి కారణం అయిన ఆర్ఎంపి అరెస్ట్

**-రిమాండ్ కి తరలింపు...**

**-ఆర్ఎంపిలు తెలిసి తెలియని వైద్యంతో ప్రజల ప్రాణాలకు హానికలిగిస్తే క్రిమినల్ కేసులు**

**- సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి**

ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 29, ప్రభాతవార్త

ఎల్లారెడ్డిపేట మండలం సముద్రలింగపూర్ తుర్కషి కాలానికి చెందిన మహిళ మరణానికి కారణం అయిన శిలీశి జజ్జరి దేవేందర్ ని అరెస్ట్ చేసి రిమండ్ కి తరలించడం జరిగిందని సిరిసిల్ల డిఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ..... ఎల్లారెడ్డిపేట్ మండలం తుర్క కాసి కాలనీ, సముద్ర లింగాపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ ఖాసింబి, వయసు 30 సంవత్సరాలు అనే మహిళకు 26 12 2024 రోజున జ్వరం రాగా తిమ్మాపూర్ గ్రామంలోని ఆర్ఎంపీ డాక్టర్ అయిన జజ్జరి దేవేందర్ వద్దకు వెళ్లగా శిలీశి దేవేందర్ ఖాసింబిని పరిశీలించి ఇంజక్షన్లు ఇచ్చి మందులు ఇవ్వగా మరునాడు జ్వరం తగ్గకపోయేసరికి మరల దేవేందర్ వద్దకు తీసుకొని వెళ్లగా ఖాసింబికి గ్లూకోజ్ లు పెట్టగా ఖాసీంబి స్పృహ కోల్పోగా బంధువులు ఎల్లారెడ్డిపేటలోని అశ్విని హాస్పిటల్‌కి తీసుకెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ 28 12 2024 రోజున మరణించినదని డాక్టర్లు తెలిపిగా,ఖాసింబి భర్త అయినమహమ్మద్ అజీమ్ ఆర్ఎంపి నిర్లక్ష్యం మేరకు తన భార్య చనిపోయిందని ఎల్లారెడ్డిపేట్ పోలీస్ స్టేట్జిన్ లో పిర్యాదు చేయగా ఎల్లారెడ్డిపేట్ ఎస్.ఐ రమాకాంత్ కేసు నమోదు చేయాగ,ఎల్లారెడ్డిపేట్ సి.ఐ శ్రీనివాస్ దర్యాప్తు చేసి ఆర్ఎంపి దేవేందర్ ని అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించడం జరిగిందని డిఎస్పీ గారు తెలిపారు.ప్రజలకు విజ్ఞప్తి... ప్రజలు అనారోగ్యంతో ఉన్నపుడు కనీస వైద్య తెలియని ఆర్ఎంపిల వద్దకు వెళ్లి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని, ప్రభుత్వ వైద్య సదుపాయాలు, అర్హత కలిగిన వైద్యలను మాత్రమే సంప్రదిం చాలన్నారు.జిల్లాలో ఉన్న ఆర్ఎంపిలు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలే తప్ప క్లినిక్ ల పేరుతో తెలిసి తెలియని వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలు మీదకు తీసుకవస్తే చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగిందని ఈ సందర్భంగా డిఎస్పీ గారు హెచ్చరించారు.



# ఆపి ,రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్లు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పావని కంటి ఆసుపత్రి మరియు ఆపి,రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యం లో జగిత్యాల నియోజకవర్గనికి చెందిన నిరుపేదలు 12 మంది కి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసి, ఉచిత కంటి అద్దాలు మందులు పంపిణి చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది,నాయకులు మాజీ ఏఎంసీ డైరెక్టర్ తిరుపతి గౌడ్,మాజీ సర్పంచ్ జక్కుల చంద్ర శేఖర్,కోలగాని సత్యం,రంగు మహేష్, ,తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణానికి చెందిన సత్య సాయి సేవ సమితి సభ్యులు కోటగిరి మహేందర్ ఇటీవల అనారోగ్యం తో మరణించగా వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ గారు. వెంట ప్రముఖ వ్యాపార వేత్తలు మంచాల కృష్ణ, కోటగిరి శ్రీనివాస్ లు ఉన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు చిన్నగూడూరు విద్యార్థి

చిన్నగూడూరు,డిసెంబర్29,ప్రభాతవార్త:

సిఎం కప్ క్రీడల్లో భాగంగా ఈ నెల 19,20,21తేదీల్లో మహబూబాబాద్‌లో జరిగిన జిల్లాస్థాయి క్రీడల్లో ఖోఖో పురుషుల విభాగంలో చిన్నగూడూరు జెడ్పిహెచ్ఎస్ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి పులి చందు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ జక్కి నాగేశ్వరరావు ఆదివారం తెలిపారు. విద్యార్థి ఈ నెల 30,31, జనవరి 1,2తేదీల్లో వరంగల్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటాడని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్ రవికుమార్, ఉపాధ్యాయ బృందం, గ్రామస్థులు అభినందించారు.

# మెట్‌పల్లి వార్త

# చట్టాన్ని అతిక్రమిస్తే చర్యలు తప్పవు

**సిఐ నిరంజన్ రెడ్డి**

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



మెట్‌పల్లి పోలీస్ సర్కిల్ పరిధిలో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా.. ఎవరైనా సరే చట్టాన్ని అతిక్రమిస్తే చర్యలు తప్పవని మెటు పల్లి సిఐ నిరంజన్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా మెటుపల్లి పోలీస్ సర్కిల్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ..డివిజన్ పరిధిలోని ప్రజలందరికీ ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.అలాగే డిసెంబర్ 31 న నూతన సంవత్సర వేడుకల్ని జరుపుకునే వాళ్లు, చట్టాన్ని అతిక్రమిస్తే, వారిని రౌడీ షీటర్లుగా గుర్తించి కేసులు నమోదు చేస్తామని సిఐ నిరంజన్ రెడ్డి సున్నితంగా హెచ్చరించారు. డిసెంబర్ 31 రాత్రి రోడ్లపైన కేకులు కట్ చేయడం, బాణాసంచాలు పేల్చడం చట్టరీత్యా నేరమని ఆయన తెలిపారు. ఒక్కసారి రౌడీ షీటర్లుగా కేసులు నమోదైతే, చాలా ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఇదిలావుంటే, మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఒక్కరు నూతన సంవత్సర వేడుకలను శాంతియుతంగా, కుటుంబ సమేతంగా జరుపుకోవాలని సిఐ నిరంజన్ రెడ్డి సూచించారు. ఈ సమావేశంలో మెటుపల్లి, మల్లాపూర్, ఇబ్రాహింపట్నం ఎస్ ఐ లు కిరణ్ కుమార్, రాజు, అనిల్ లు పాల్గొన్నారు.

# విజేతలకు బహుమతి పంపిణీ

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:



ఆదివారం జరిగిన మెట్‌పల్లి మైనారిటీ ఛాంపియన్షిప్ టోర్నమెంట్లో ముస్లిం పుర జట్టు ఫైనల్లో నెగ్గి విజేతగా నిలిచినట్లు మైనారిటీ నాయకుడు ఎండి రైసుద్దీన్ తెలిపారు. టోర్నీలో పట్టణానికి చెందిన 12 జట్లు తలపడగా ఫైనల్లో గాజులపేట్ జట్టుపై ముస్లిం పుర జట్టు విజేతగా నిలిచినట్లు నిర్వాహకులు తెలిపారు. మహమ్మద్ అఖిల్, కాజా అజీమ్ ,మమ్మద్ ఇర్ఫాన్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మహమ్మద్ అక్తర్ జానీ, అబ్దుల్ హఫీజ్, మహమ్మద్ భారీ, అజాహార్ ఆలం ఖాన్, మహ్మద్ షారుఖ్, మహమ్మద్ అజీమ్, గఫూర్ చాంద్, కలీం, నదీమ్, ఆరిఫ్ లు పాల్గొని విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.

# జిల్లాకోర్టు ఏజిపిగా గార్లమండల పద్మశాలి ముద్దుబిడ్డ సునిత నియామకం

గార్ల, డిసెంబర్29 ప్రభాతవార్త:

మహబూబాబాద్ జిల్లా కోర్టు నందు అసిస్టెంట్ గవర్నమెంటు ప్లీడరు(ఏజిపి)గా మండల పరిధి ముల్కనూరు పంచాయితీ గుంపెళ్ళగూడెం గ్రామానికి చెందిన పద్మశాలి ముద్దుబిడ్డ తాటిపాముల సునితను నియమిస్తు రాష్ట్రప్రభుత్వ పక్షాన న్యాయశాఖ ఉత్తర్వులు జారిచేశారు. తాటిపాముల సునిత జిల్లా కోర్టులో గత పదిసంవత్సరాల నుండి పనిచేస్తున్నట్లు ఏజిపిగా నియమితులైన సునిత పెర్కోన్నారు. గత 10సంవత్సరాలుగా నిరుపేదలకు తనవంతుగా ఉచితంగా కేసులను న్యాయపరంగా వాధించి పరిష్కరించి ఆర్థికంగా ఆదుకోవడం జరిగిందని, భవిష్యత్‌లో కూడ తన బాధ్యతను నిర్వర్తిస్తానని సునిత తెలిపారు. గార్లమండలానికి చెందిన ఒక మహిళ జిల్లాకోర్టులో లాయరుగా పనిచేస్తు అసిస్టెంట్ గవర్నమెంటు ప్లీడరుగా నియామకం కావడం పట్ల పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు వేముల వెంకన్న, జిల్లా ప్రధానకార్యదర్శి, గార్లమండల అధ్యక్షులు అలవాల రామకృష్ణ అభినందనలు తెలిపారు.

# తెలంగాణలో ప్రగతికి పునాదులు వేసిందే తెలుగుదేశం పార్టీ

## ఆవునూరి దయాకర్‌రావు

తంగళ్ళపల్లి డిసెంబర్ 29 ప్రభాతవార్త:



తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్య క్రమం తంగళ్ళపల్లి మండల కేంద్రంలో సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి ఆవునూరి దయాకర్ రావు ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ మేరకు సభ్యత్వ నమోదు ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ అభ్యు దయభావాలు, సమసమాజ సిద్ధాంతాలతో, సంస్కరణలతో తెలంగాణ ప్రాంతంపై తనదైన ముద్ర వేశారు. తెదేపా అధికారంలోకి వచ్చేనాటికి ఆంధ్ర ప్రాంతంలో మునసబు, కరణాలు, తెలంగాణలో పటేల్, పట్వారీలు గ్రామీణ ప్రాంతాలను తమ గుప్పిట పెట్టుకుని ప్రజలను శాసించేవారు అని అన్నారు. ఎన్టీఆర్ ఆ వ్యవస్థలను రద్దుచేయడంతో బడుగులకు స్వేచ్ఛ దొరికింది అని తెలిపారు. వారందరినీ ఎన్టీఆర్ రాజకీయాలలోకి ఆహ్వానించి ప్రోత్సహించారు దాని ఫలితంగా తెలంగాణలో బీసీ, దళిత నేతలు రాజకీయాల్లో రాణించారు అని పేర్కొన్నారు. నారా చంద్రబాబు నాయుడు హయాంలో యువతకు వేలల్లో ఐటి ఉద్యోగాలి స్తోన్న హైటెక్ సిటీ అభివృద్ధికి అద్దంలా నిలిచే సైబర్ సిటీ, శంషాబాద్ అంతర్జాతీయ విమానా శ్రయం, ఔటర్ రింగ్ రోడ్, ఎంఎంటిఎస్ పరుగులు, ఫ్లైఓవర్లు, మల్టీ ప్లెక్సులు, బిజినెస్ స్కూళ్ళు, అంతర్జాతీయ వ్యాపార సంస్థలు హైదరాబాద్ లో ఇంతటి అభి వృద్ధికి బాటలు వేసింది నూటికి నూరుపాళ్లా నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని తెలుగుదేశం ప్రభుత్వమే అని తెలిపారు. విజన్ 2020 ఆలోచనలకు చంద్రబాబు ఇచ్చిన తొలిరూపమే సైబరాబాద్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షులు కదారి రాంరెడ్డి, పయ్యావుల లక్ష్మణ్, గ్యాద సత్తయ్య, మిద్దె ప్రకాష్, ఎడమల ప్రభాకర్ రెడ్డి, బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..




## మృతుల కుటుంబాల పరామర్శ

ప్రభాతవార్త/ఇల్లంతకుంట:



మండలములోని ఆయా గ్రామాలలో గత కొద్దిరోజుల క్రితం అకాల మరణం చెందిన కుటుంబ సభ్యులను బిజెపి మండల శాఖ మాజీ అధ్యక్షుడు ,బిటిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బెంద్రం తిరుపతి రెడ్డి ఆదివారం పరామర్శించారు . రేపాక గ్రామంలో సొల్లు చంద్రయ్య , కందికట్కూర్ గ్రామంలో సందవేని గౌరవ్వ, బిగుళ్ల రమేష్, రహీంఖాన్‌పేట (ఎర్నార్సు పల్లి) గ్రామంలో రెడ్డవేణి ప్రశాంత్ బలవన్మరణం చెందగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ఒక్కొక్క కుటుంబానికి 50 కేజీల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సేవా ప్రతినిధులు బొల్లం రాం సాగర్, అ్నతగిరి అనిల్ , రొండ్ల శివ , రాజీ రెడ్డి, ఉత్కం సంతు, మాసం రాజశేఖర్ , కోదాని కనకయ్య , చుక్క రమేష్ , గజ్జల శ్రీనివాస్ , రాగుల భూమయ్య, జెట్టి కనుకయ్య, జెట్టి హరికృష్ణ , బత్తిని స్వామి, జెట్టి ప్రశాంత్ లు ఉన్నారు .

## కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను కలిసిన గెజిటెడ్ అధికారుల సంఘం

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:

తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా సభ్యులు కేంద్ర మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ ను కరీంనగర్ లోని రేకుర్తి హనుమాన్ ఆలయ పరిసరాల్లో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ సభ్యులందరిని అభినందించి



శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగుల వెంట తాను ఎప్పుడూ ఉంటానని తెలిపారు. సిరిసిల్ల జిల్లా అభివృద్ధి కి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గేజిటెడ్ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు సమర సేన, సెక్రెటరీ జబీ, జాయింట్ సెక్రటరీలు శ్రీకాంత్, చంద్రకళ, పబ్లిసిటీ సెక్రటరీ కిరణ్, కార్యవర్గ సభ్యులు శేఖర్, భాగ్యలక్ష్మి , శ్రావ్య పాల్గొనడం జరిగింది.

## చికిత్స పొందుతున్న బాలికకు ఎల్ఓసి పంపిణీ

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గుండె సంబంధించి వ్యాధితో చికిత్స పొందుతున్న గంభీరావుపేట మండలం దమ్మనపేట గ్రామానికి చెందిన గాథం ప్రిన్సీ (16) బాలికకు ఆదివారం ఎల్ ఓ సి అందజేశారు. హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా రూ.1.50 వేల ఎల్ ఓ సి కాంగ్రెస్ నాయకులు జిల్లా రెడ్డి జేఏసీ అధ్యక్షుడు ఆరుట్ల అంజి రెడ్డి చేతుల మీదుగా బాలికకు ఎల్ఓసి అందించారు. నిరుపేద కుటుంబానికి చెందిన ప్రిన్సి గుండె సంబంధించి వ్యాధితో బాధపడుతుందని తెలుపగా వెంటనే స్పందించి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఎల్ ఓ సి మంజూరు చేయించినట్లు తెలిపారు. అందుకు కృషి చేసిన సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్ కు కుటుంబీకులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

తంగళ్ళపల్లి, డిసెంబర్ 29, ప్రభాతవార్త:

తంగళ్ళపల్లి మండలం చిన్నలింగాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు గుర్రం రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను స్థానిక కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదల కుటుంబాల వైద్యానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ చెక్కుల మంజూరు కి కృషిచేసిన ముఖ్యమంత్రి శ రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కెకె మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ జే టోనీ, మాజీ ఎంపీటీసీ బైరినేని రాము లకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ డైరెక్టర్ మంద నారాయణ గౌడ్ ,శ్రీరాముల వెంకటేష్, బోలవేని అనిల్, మాసిని మధు, రెగుల ఎలయ్య, పిట్ల పర్శరములు, వంతడుపుల బాలరాజు, గుర్రం యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు..



## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ఔగంభీరావుపేట మండల కేంద్రంలోని 9 మంది బాధితులకు ఆదివారం సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్ చేతుల మీదుగా పార్టీ నాయకులు పలువురికి చెక్కులను అందజేశారు. దాదాపు రూ. 2.94,500 సీఎంఆర్ఎఫ్ చెక్కులను బాధితులకు అందించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా పార్టీ అభివృద్ధి చేస్తుందన్నారు. నిరుపేద కుటుంబాలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించి వారికి అండగా నిలువడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. పది ఏళ్లలో ఎన్నడులేని విధముగా ప్రజా ఆరోగ్యం పై పెద్ద ఎత్తున ఈ ప్రజా ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. చెక్కుల మంజూరు కి కృషిచేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గౌరీ శంకర్, ఎడబోయిన ప్రభాకర్, అక్కపల్లి బాలయ్య ,జంగం రాజులు, గుడికాడి బాలయ్య, దేశెట్టి రాజశేఖర్ యండి యదుల్లా, గుడికాడి కుమార్, పెద్దవేణి మల్లయ్య, బంగ్లా రాజాగౌడ్, లక్కం నాంపల్లి ,ఎగదండి మహేష్ ,వినోద్, బంటు ప్రసాద్ ,చంద్రం యాదవ్, తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలు జాగ్రత్తగా నిర్వహించుకోవాలి

### - మద్యం సేవించి పట్టుబడితే కేసులు తప్పవు

### -- బోయినిపల్లి ఎస్ఐ పృథ్వీధర్ గౌడ్

బోయినిపల్లి, ప్రభాత వార్త:



నూతన సంవత్సర వేడుకలు జాగ్రత్తగా నిర్వహించుకోవాలని, మద్యం సేవించి పట్టుబడితే కేసులు తప్పవని బోయినిపల్లి ఎస్ఐ పృథ్వీధర్ గౌడ్ హెచ్చరించారు. బోయినిపల్లి మండలంలోని కొదురుపాక చౌరస్తా వద్ద డిసెంబర్ 31న విందు వేడుకలు, నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలను పురస్కరించుకొని సోమవారం బోయినిపల్లి ఎస్ఐ పృథ్వీధర్ గౌడ్ అధ్వర్యంలో విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.... డిసెంబర్ 31న డీజే లు పెట్టకూడదని, వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, ఒకవేళ మద్యం తాగి వాహనాలు నడిపితే సదరు వాహనదారులపై కేసులు నమోదు చేయబడుతాయని, డిసెంబర్ 31 అర్ధరాత్రి వరకు విస్తృతంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించబడుతుందని, ఎవరైనా తాగి వాహనాలు నడిపితే వారి వాహనాలు సీజ్ చేసి, వారిపై కేసు నమోదు చేస్తామని, నూతన సంవత్సర వేడుకలను వారి వారి ఇళ్ళల్లోనే సంబరాలు జరుపుకోవాలని వెల్లడించారు.

## బాలరాజుపల్లిలో పుట్టపోచమ్మ గుడి పునర్నిర్మాణం

జూలపల్లి, ప్రభాతవార్త:

బాలరాజుపల్లి గ్రామ శివారులోని పుట్టపోచమ్మ గుడి పూర్తిగా శిథిలావస్థకు గురికావడంతో పెద్దపల్లి లో నివాసం ఉంటున్న బూతుకూరి రాయమల్లు, వారి సోదరులు పోచమల్లు, వెంకటేష్, నర్సింగ్, తిరుపతి లను సంప్రదించగా వారు రెండు లక్షల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారు. వారికి ఇక్కడ గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. మళ్ళీ పునః నిర్మాణం కోసం ఆదివారం రోజున భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ అడువాల తిరుపతి, అట్ల రాజయ్య, గసికంటి జనార్దన్, కొట్టే సంజీవ్, కన్నం చంద్ర మోళి, కొల్లూరు రాములు, కోరుకంటి భూమయ్య, కుంటూరి స్వామి, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.




# సంతోషాల మధ్య నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకుందాం

**జిల్లా వ్యాప్తంగా డిసెంబర్ 31 రోజున విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు**
**డీజేలు, అధిక శబ్దం వచ్చే బాక్స్ లు వినియోగిస్తే ఉపేక్షిం**
**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:** సంతోషాల మధ్య నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పిలుపునిచ్చారు . నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న సందర్భంగా జిల్లా పరిధిలోని ప్రజలు ప్రశాంతమైన వాతవరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భద్రత ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. డిసెంబర్ 31రోజున జిల్లా వ్యాప్తంగా పట్టణ, గ్రామీణా ప్రాంతాల్లోను ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీలు నిర్వహిస్తామని ,నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసే ఎలాంటి కార్యక్రమాలు అయినా సరే నిర్వాహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తూ అనుమతులు తీసుకోవాలన్నారు. అలాగే ప్రజలను ఇబ్బందులకు గురిచేసే విధంగా నిబంధనలకు విరుద్ధంగా డి జే లు,అధిక శబ్దం వచ్చే బాక్స్ లు ఏర్పాటు చేస్తే ఉపేక్షించేది లేదని తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పోలీసుల సూచనలు నిబంధనలు....డిసెంబర్ 31వ తేదీన టపాసులు, మైకులు ఎక్కువ సౌండ్ పెట్టి ఎవరిని ఇబ్బంది పెట్టకూడదని అలా చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.డిసెంబర్ 31వ తేదీన జిల్లా వ్యాప్తంగా డీజే లు నిషేధం, నిబంధనలు విరుద్ధంగా వినియోగిస్తే సీజ్ చేసి,కేసులు నమోదు చేస్తాం.మద్యం మత్తులో వాహనాలు నడవడం నేరం, వాహనాలు ఇష్టానుసారంగా వేగంగా నడిపితే కేసులు నమోదు చేయడంతోపాటు జైలు శిక్ష విధించబడుతుందిఇండ్లు , ప్రవేట్ ఆస్తులపై, వీధి దీపాల పై రాళ్ళు వేయడం, అద్దాలను పగలగొట్టడం, మహిళలను ఇబ్బంది పెట్టిన, అసభ్యంగా ప్రవర్తిస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం. ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం. న్యూ ఇయర్ వేడుకలలో నిషేధిత డ్రగ్స్, గాంజా వంటి మత్తు పదార్థాలు విక్రయించిన, వినియోగించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మద్యం దుకాణాలను నిర్ణీత సమయంలో క్లోజ్ చేయాలి, మైనర్లకు మద్యం అమ్మకూడదు. బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు పెడుతాం.మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారికి వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తామని, వారి వల్ల ఏదైనా ప్రమాదం చోటు చేసుకుంటే వారి సంరక్షకుల పైన కేసులు నమోదు చేస్తాం. పై అంక్షలను ఎవరైన అతిక్రమించి న, ఉల్లంఘిం చినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 నంబర్‌కు సమాచారం అందించడం ద్వారా తక్షణమే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ వేడుకలను ప్రజలు, యువత తమ ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరమైన వాతరణంలో నిర్వహించుకోవాలని ఎస్పీ గారు ప్రజలకు సూచించారు. 2025 సంవత్సరంలో ప్రజలందరికీ మంచి కలగాలని ఆశిస్తూ, జిల్లా ప్రజలకు పోలీస్ శాఖ తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు.



# రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

**వేములవాడ ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. భక్తులు పవిత్ర ధర్మ గుండంలో పుణ్య స్నానాలు ఆచరించి క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారి దర్శనానికి రెండు గంటల సమయం పట్టింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు అని ఏర్పాట్లు చేశారు. మాస శివరాత్రి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు..మాస శివరాత్రి సందర్భంగా ఉదయం స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. సాయంత్రం స్వామివారి కల్యాణ మండపంలో 365 మట్టి ప్రమిదలతో వైభవంగా మహాలింగార్చన గావించారు. లింగార్చనలో భక్తులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# ఉన్న మాటంటే ఉలుకెందుకు..?

**- సంపాదన పెరిగితే చరిత్ర మారదు..! - కాంగ్రెస్ నాయకులకు సవాల్..**
**- మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్..**



**రామగిరి, ప్రభాతవార్త:** దొంగలు దొంగలంటే భుజాలు పునుక్కున్నట్లు ఉన్న మాటంటే కాంగ్రెస్ నాయకులకు అంత ఉలుకెందుకని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్ విమర్శించారు. ఆదివారం సెంటినరీకాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇద్దరు పోలీస్ అధికారులు కనీసం వార్డు మెంబర్ కూడా కాని ఒక కాంగ్రెస్ నాయకుని ఇంటికి వెళ్లి శాలువాలు కప్పించుకోవడం ఎంతవరకు సమంజసమని మా నాయకుడు పోలీసులను ప్రశ్నిస్తే పాపం ఈ కాంగ్రెస్ నాయకుని అహం దెబ్బతిన్నట్లున్నదని ఆయన ఎద్దేవా చేశారు. పోలీస్ శాఖ పారదర్శకంగా పనిచేయాలి కాని అధికార పార్టీ నాయకులకు మోకరిల్లి ఆ శాఖ ప్రతిష్ట దెబ్బతీయొద్దు. తాను శాలువా కప్పిన ఆ ఇద్దరు ఏసీపీలకు తనతో వ్యక్తిగత సంబంధాలున్నాయని చెప్తున్న సదరు నాయకుడు ఆ వ్యక్తిగత సంబంధాలను అడ్డం పెట్టుకునే మాపై అక్రమ కేసులు పెట్టిస్తున్నాడా? అని ప్రశ్నించారు. ఇక సదరు నాయకుడు నిన్నటి రోజున చెప్పదలుచుకున్న విషయం ఏమిటో తెలియలేదని, మా నాయకుడు వామన్‌రావు కేసు నుండి ఎలా బయటపడ్డావో నీకు తెల్సినప్పుడు ఇన్ని రోజులు ఎందుకు మౌనంగా ఉంటున్నావో ప్రజలకు వివరించాలన్నారు.ఇక చరిత్ర విషయానికి వస్తే మనకు సంపద పెరిగిన దగ్గర నుండి చరిత్ర మొదలు కాదు, మన చరిత్ర ఏంటో ప్రజలందరికీ తెలుసు. ఇక్కడ ఎవరి కింద ఎవరు పనిచేయరు, అంతా కలిసి పని చేస్తారు. మీకు ఇంకా బానిస లక్షణాలు పోక మా నాయకుని దగ్గర పనిచేసేందు, మా నాయకుని దగ్గర పనిచేసేందని అంగీలు చింపుకునుడు మాని బానిసత్వాన్ని వీడండి. మీ నాయకునికి అధిష్టానం టికెట్ ఇస్తే, మీ నాయకుడు మండల స్థాయి స్థానిక సంస్థల అభ్యర్థులకు టికెట్లిస్తడు, మండల స్థాయి నాయకులు గ్రామస్థాయి వారికి టికెట్లిస్తరు అంత మాత్రాన ఒకరి దగ్గర ఒకరు పనిచేసినట్లు కాదు అంతా కలిసి పనిచేసినట్లు, ముందు ఆ బానిసత్వం వీడండి అని అన్నారు. మా నాయకుడు వెన్నుపోటు పొడిచి రాలే మీలాగ ఆత్మాభిమానం చంపుకుని ఆయన కాళ్ల దగ్గర బానిస లాగా బతుక అని ఎదురించి అధికార పార్టీని వీడి ప్రతిపక్షంలో చేరిండు తప్ప వెన్నుపోటు పొడిచి కాదు అనే విషయాన్ని తెలుసుకోమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఎలాంటి రాజకీయ వారసత్వం లేకుండా మీ నాయకున్నే ఓడించి ఒక్కసారి ఎమ్మెల్యే అయిన విషయాన్ని గుర్తు పెట్టుకో. నువ్వు వ్యక్తిగతంగా మాట్లాడుదామంటే వ్యక్తిగతంగా, రాజకీయంగా మాట్లాడుదామంటే రాజకీయంగా మాట్లాడుదాం మేము దేనికైనా సిద్ధమే.. కానీ అధికార మదంతో రెచ్చిపోతే అధికారం పోయిన తర్వాత ఆగం అయితవనే విషయాన్ని గుర్తెరిగి మాట్లాడాలి. నీ మీద అంత ప్రేమున్న మీ నాయకుడు కార్పోరేషన్ పదవుల్లో నీకు కూడా అవకాశం ఇస్తే ఈ ప్రశ్నే ఉత్పన్నం కాకపోవు కదా.. నీ అక్కసును మా నాయకుని మీద కాకుండా పదేండ్ల నుండి నేను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షునిగా పనిచేసినా నన్నెవరూ గుర్తిస్తలేరు సారూ నాకు కార్పోరేషన్ ఇప్పించుండ్రి అని కొట్లాడు. ఈ విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శంకేషి రవీందర్, రైతుబంధు అధ్యక్షుడు మాదరవేణి కుమార్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు కాపురవేన భాస్కర్, నాయకులు కొండవేన ఓదెలు, మేడగొని రాజన్న, ఆసం తిరుపతి, బాద్రపు ప్రశాంత్, గద్దల శంకర్, మట్ట రాజు, కాట అనిల్, ఇజ్జగిరి సాకేత్, బండి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల లేడీస్ ఎంపోరియం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**





జగిత్యాల లేడీస్ ఎంపోరియం యూనియన్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి హాజరై నూతన కార్యవర్గాన్ని అభినందించి, శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల అభివృద్ధి కి కృషి చేస్తా...పార్టీలు,రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి కి కృషి చేస్తా..జగిత్యాల విద్య వైద్యానికి హబ్ గా మారనుంది.జగిత్యాల నియోజకవర్గానికి కస్తూర్బా,ఏకలవ్య పాఠశాల,కేంద్రీయ విద్యాలయం,నవోదయ స్కూల్ మంజూరు కాన్నాయి.జగిత్యాల పట్టణం అభివృద్ది మౌలిక సదుపాయాలు కల్పనతోనే వ్యాపారాలు వృద్ది సాధిస్తాయి అన్నారు ఎమ్మెల్యే.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, పాంపర్తి రవీందర్, వర్తక సంఘం అధ్యక్షులు కమటాల శ్రీనివాస్, అధ్యక్షులు దీటి అంజయ్య,ప్రధాన కార్యదర్శి ఊటూరి శ్రీధర్,కోశాధికారి వేణుమాధవ్,గౌరవ అధ్యక్షులు మల్లికార్జున్, నాగభూషణం, శ్రీనివాస్,కౌన్సిలర్ లు చుక్క నవీన్,కప్పల శ్రీకాంత్,కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# రాజన్నను దర్శించుకున్న పాట్నా హైకోర్టు జడ్జి

**వేములవాడ ప్రభాతవార్త:**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానాన్ని పాట్నా హైకోర్టు జడ్జి జస్టిస్ జి. అనుపమ చక్రవర్తి దంపతులు ఆదివారం దర్శించుకున్నారు. జస్టిస్ దంపతులకు ఆలయ సంప్రదాయ ప్రకారం పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కళ్యాణ మండపంలో జస్టిస్ దంపతులకు ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం అందజేశారు. సిరిసిల్ల సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి గడ్డం మేఘన పాట్నా హైకోర్టు జస్టిస్ కు పూల మొక్క అందించారు. ఆలయ ఈవో కె వినోద్ రెడ్డి జస్టిస్ దంపతులకు శేషవస్త్రం కప్పి, లడ్డు ప్రసాదం అందజేశారు. వీరి వెంట ఆర్డీఓ రాజేశ్వరరావు, వేములవాడ సిఐ వీరప్రసాద్, ఆలయ పర్యవేక్షకులు వారి నరసయ్య ఉన్నారు.

# సిఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీలకు జ్యోతి హై స్కూల్ ఐఐటి అకాడమీ విద్యార్థులు

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త :**



జగిత్యాల పట్టణంలోని జ్యోతి హై స్కూల్ ఐఐటి అకాడమీ కి చెందిన 10 వ విద్యార్థి తౌహిద్ , 9 వ తరగతి విద్యార్థిని అనూహ్య లు మహబూబ్ నగర్ లో డిసెంబర్ 31 ,2024 నుండి జనవరి 2 , 2025 వరకు జరిగే సిఎం కప్ రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీలకు ఎంపిక అయ్యారు.అదే విధంగా 9 వ తరగతి విద్యార్థి ఎతేశ్యముద్దీన్ తెలంగాణా స్పోర్ట్స్ స్కూల్ హకింపేట్ లో జరిగే సిఎం కప్ రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ పోటీలకు ఎంపిక అయ్యారు . ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ విద్యార్థులను అభినందించి , రాష్ట్ర స్థాయి లో ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్, ఉపాధ్యాయ బృందం , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# కుంగ్ ఫు బెల్టుల ప్రధానం

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**

జగిత్యాల పట్టణం లోని వీరా కుంగ్ ఫు అకాడమీ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గ్రాండ్ మాస్టర్ శేఖర్ ఆధ్వర్యంలో ఆదివారం బెల్టుల ప్రధానోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మాస్టర్ వెంకటేశ్వర్లు మరియు మాస్టర్ రాజు విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొనారు.



# సుప్రీంకోర్టు వర్గీకరణకు ఇచ్చిన తీర్పు కు అందరూ సహకరించాలి..

## మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్..

## ఘనంగా ప్రపంచ మాదిగ దినోత్సవ వేడుకలు..

మానకొండూర్, ప్రభాతవార్త:

భారత రాజ్యాంగ బద్ధంగా సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ కోసం ఇచ్చిన తీర్పు కు అన్ని వర్గాల వారు అందరూ సహకరించాలని మానకొండూరు మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ కోరారు. ఆదివారం మానకొండూరు మండల కేంద్రంలో ప్రపంచ మాదిగ దినోత్సవ వేడుకలను దండోరా నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల దండోరా నేతలతో కలిసి, మానకొండూరు మాజీ ఎమ్మెల్యే ఆరెపెల్లి మోహన్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ముందుగా మాదిగ సోదరులు చెరువు కట్ట సమీపంలో నుండి తూర్పు దర్వాజా వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం దండోరా నేత కొండ్ర సంపత్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ మాటా ్లడుతూ.. దేశ, రాష్ట్ర జనాభా ప్రతిపాదిన ప్రకారం రిజర్వేషన్లు కల్పించవచ్చని భారత రాజ్యాంగంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పొందపరచిన రాజ్యాంగం ప్రకారమే సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు తీర్పునిచ్చిందని తెలిపారు. ఎస్సీ వర్గీకరణలో మాదిగ, మాల, దక్కలి, చిందు కులాలతోపాటు 59 కులాలు ఉన్నాయని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ కోసం రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించడమే కాకుండా, వర్గీకరణ చేపడతామని హామీ పట్ల మాదిగలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. మాల మహానాడు, మాదిగ సోదరులు అన్నదమ్ముల వలె కలిసి ఉండాలే తప్ప, వర్గాల పేరుతో విభేదాలు వద్దని తెలిపారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రభుత్వం అమలు చేసేంతవరకు మాదిగల పోరాటం కొనసాగించాలని ఆరెపల్లి మోహన్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దండోరా నేతలు కొండ్ర సంపత్, గసిగంటి సంపత్, రొడ్డ అంజయ్య, రామగిరి అంజయ్య, కొండ్ర వెంకట స్వామి మోదుంపల్లి బాబు,జేరిపోతుల సునీల్,అనిల్ ,కసిపాక శ్రీనివాస్ ,రామగిరి రాజు, ఆరెపల్లి సుమన్,పాపయ్య,సంపత్ ముకుందం,సంజీవ్, రొడ్డ పద్మ రాణియాదగిరి, అనిత,స్వప్న ,మల్లికా, ఇరుగురాల రాజమల్లమ,పద్మ,రేణుకా, శంకర్, పాముల రమణ, జీడి శ్యాంసుందర్, తదితరులు పాల్గొన్నారు



# సీఎం గారు...సమగ్ర శిక్ష న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

## పలు ఉపాధ్యాయ సంఘాల నాయకుల డిమాండ్

## 20వ రోజుకు చేరిన నిరవధిక సమ్మె

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఎస్ఎస్ఏ ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మె 20 రోజుకు చేరడంతో తెలంగాణ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మణిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరసింహస్వామి, తెలంగాణ టీచర్స్ యూనియన్ 33 జిల్లాల అధ్యక్ష ,కార్యదర్శులు,జిల్లా, మండల నాయకులు, పిఆర్ టి యు టి ఎస్ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి, పిఆర్ టియు టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ముస్కు తిరుపతి రెడ్డి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కరుణాకర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, పూర్వ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, జిల్లా నాయకులు, మండల నాయకులు, తెలంగాణ సమగ్ర శిక్ష రాష్ట్ర అధ్యక్షులు దుండిగల్ యాదగిరి, టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోలు సత్యనారాయణ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గత ఏడాది సెప్టెంబర్ 13న పిసిసి అధ్యక్షుని హోదాలో ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులు హనుమకొండలో ఏకశిల పార్క్ వద్ద చేస్తున్న దీక్ష శిబిరాన్ని సందర్శించి కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే వందరోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.సమగ్ర శిక్ష ఉద్యోగుల ప్రధాన డిమాండ్లు అయిన రెగ్యులరైజేషన్, ఉద్యోగులకు 10 లక్షల హెల్త్ కార్డులు, సమగ్ర శిక్ష మహిళా ఉద్యోగులకు 108 రోజులు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు, 61 సంవత్సరాలు నిండిన ఉద్యోగులకు 20 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్. మరణించిన ఉద్యోగ కుటుంబాలకు 15 లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ మహిళా ఉద్యోగుల మాదిరిగా అన్ని రకాల సెలవులు ప్రభుత్వం వెంటనే ప్రకటించి వారి జీవితాలలో ఆనందా లు,వెలుగులు నింపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.సమగ్ర శిక్ష ఉద్యోగులు చాలీచాలని వేతనంతో అత్యంత దుర్భర పరిస్థితులలో జీవనం గడుపుతున్నారని, వారిని రెగ్యులర్ చేయాలని, లేనిపక్షంలో పే స్కేల్ ప్రకటిస్తే ఆనందంగా వారి వృత్తి నిర్వాహణలో ప్రభుత్వానికి,ఇటు ఉపాధ్యా యులకు మధ్య వారధిగా ఉంటూ కార్యనిర్వహణలో అంకితభావంతో పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు బెజ్జంకి ఆంజనేయులు,జిల్లా అధ్యక్షులు గుండా రాజిరెడ్డి,జిల్లాప్రధాన కార్యదర్శి మహేష్,జిల్లా ఉపాధ్యక్షులు రమేష్,రవిచంద్ర, శ్రీనివాస్,భరత్ కేజీబీవీ ప్రత్యేక అధికారులు,పీజీసీఆర్టీలు, సి ఆర్ టి లు, డిపిఓ స్టాఫ్,ఐఈఆర్పిలు, సిఆర్పిలు, ఎమ్ఐఎస్ కోఆర్డినేటర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్స్, మెసెంజర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# శ్రీచైతన్యలో స్కాలర్షిప్ టెస్ట్

## చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి

కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:

పదవతరగతి చదువుచున్న విద్యార్థులకు ప్రతిభ ఆధారంగా 100 శాతం వరకు ఫీజు రాయితీతో కూడిన విద్యను,బహుమతులను అందించడానికి శ్రీచైతన్య ఐఐటి జేఈఈ నీట్ అకాడమీలో స్కాలర్షిప్ టెస్ట్ ను ఆదివారం నిర్వహించినట్లు శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి తెలిపారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిభ, ఆర్థిక స్థోమత సరిగా లేని పేద విద్యార్థులకు ఐఐటిజేఈఈ మెయిన్స్, నీట్ ఎఫ్సెట్ శిక్షణ తో పాటు ఇంటర విద్యను కార్పొరేట్ స్థాయిలో అందించాలని మంచి ఉద్దేశ్యంతో తమ శ్రీచైతన్య విద్యాసంస్థ ద్వారా స్కాలర్ షిప్ టెస్ట్ నీ నిర్వహించినట్లు తెలిపారు. స్కాలర్ షిప్ టెస్టుకు 2403 మంది విద్యార్థినీ,విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. ఈ పరీక్షల్లో విద్యార్థుల ప్రతిభ మార్కుల ఆధారంగా వందశాతం వరకు ఫీజు రాయితీ ఇవ్వనున్నట్లు తెలిపారు. దీంతో పాటు ఆయా పాఠశాలల యాజమాన్యాన్ని కూడా సన్మానించనున్నట్లు తెలిపారు. మొదటి బహుమతి లాప్ టాప్, 2,3,4,5 బహుమతులకు టాబ్స్,రివార్డులు అందజేస్తామన్నారు. ఈ స్కాలర్ షిప్ టెస్టు విజయవంతం చేయడానికి దోహదపడిన తల్లిదండ్రులకు, స్కూల్ యజయాన్యానికి అభినందనలు తెలిపారు. స్కాలర్ షిప్ టెస్టు విజయవంతం చేయడానికి కృషి చేసిన అధ్యాపక,అధ్యాపకేతర బృందాని అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీచైతన్య ల డైరెక్టర్ కర నరేందర్ రెడ్డి, డీన్ జగన్ మోహన్ రెడ్డి, జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్, ఏజియమ్ శ్రీనివాస్, అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.



కరీంనగర్ వార్త

# రాష్ట్ర స్థాయి సీ ఎం కప్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు...

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

వరంగల్ లో సోమవారం నుండి జరిగే రాష్ట్ర స్థాయి సీ. ఎం కప్ రాష్ట్ర



స్థాయి ఖో ఖో పోటీలకు కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ యం డి కాలనీ లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థి కే. సంధ్య, డైట్ కళాశాల కు చెందిన విద్యార్థి జయ ఎంపికైనట్లు పి డి బస్సీలాల్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, డైట్ ప్రిన్సిపాల్ మొండయ్య అభినందించారు

# అగ్ని ప్రమాద బాధితులకు అండగా కార్పొరేటర్

కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:

కరీంనగర్ నగరపాలక సంస్థ ఒకటో డివిజన్ తీగలగుటపల్లి పరిధిలోని అంబేద్కర్ నగర్ నివాసి జంగాపల్లి శంకర్ ఇల్లు శనివారం అగ్ని ప్రమాదానికి గురైంది. ప్రమాదంలో ఇంట్లోని నిత్యవసర వస్తువులు విద్యుత్ పరికరాలు మొత్తం కాలిపోయాయి.ఒకటో డివిజన్ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ బాధితులకు అండగా నిలిచి, తన సొంత ఖర్చులతో ఆ నిరుపేద కుటుంబానికి అవసరమైన నిత్యవసర వస్తువులు , విద్యుత్ సామాగ్రి ని ఆదివారం అందించారు.

# కేంద్ర మంత్రి సంజయ్ ని కలిసిన గెజిటెడ్ అధికారుల సంఘం

కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:

తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా సభ్యుడు, కేంద్ర మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ కుమార్ ను



కరీంనగర్ లోని రేకుర్తి హనుమాన్ ఆలయ పరిదిలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. బండి సంజయ్ సభ్యులందరిని అభినందించి శుభాకాంక్షలు తెలియచేసారు. ఉద్యోగుల వెంట తను ఎప్పుడూ ఉంటానని సంజయ్ తెలియచేసారు. సిరిసిల్ల జిల్లా అభివృద్ధి కి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సమర సేన, సెక్రెటరీ జబీ, జాయింట్ సెక్రటరీలు శ్రీకాంత్, చంద్రకళ, పబ్లిసిటీ సెక్రెటరీ కిరణ్, కార్యవర్గ సభ్యులు శేఖర్, భాగ్యలక్ష్మి , శ్రావ్య పాల్గొన్నారు...

## గంజాయి కనిపిస్తే.. జైల్లో ఊసలు లెక్కపెట్టల్సిందే, సిఐ వరంగంటి



*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో దొరికిన గంజాయి, అక్రమ మద్యం సంఘటనలు దృష్టిలో పెట్టుకుని జిల్లా పోలీస్ శాఖ ఉన్నతాధికారుల ఆధేశాల మేరకు జమ్మికుంట సిఐ వరంగంటి రవి ఆధ్వర్యంలో ఇల్లందకుంట, వీణవంక మండలాల ఎస్సైలు, పోలీస్ సిబ్బంది గత నాలుగు రోజులుగా పట్టణంతో పాటు పరిసర ప్రాంతాలలో విసృతంగా తనిఖీలు చేస్తున్నారు. నూతన సంవత్సర వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకుండా జమ్మికుంట పట్టణంలోని రైల్వే స్టేషన్, ఆర్టిసీ బస్టాండ్, మోత్కులగూడెం చౌరస్తా, కొత్తపల్లి, ప్రభుత్వ జూనియర్ కళాశాల, మున్సిపాలిటీ ఏరియా, పాత మార్కెట్, కొత్త మార్కెట్ ఏరియాలలో పోలీసులు గట్టి నిఘా ఏర్పాటు చేసారు. కొత్త సంవత్సరం వేడుకలకు కొన్ని ముఠాలు సొమ్ము చేసుకోవడానికి యువతను టార్గెట్ చేసుకుని, గంజాయి, ఇతరత్ర మదక ద్రవ్యాలు, డ్రగ్స్ ఎక్కడ నుండి దిగుమతి కాకుండా, ఏ రూట్లలో సరఫరా కాకుండా ముందస్తుగా సిఐ రవి ఆధ్వర్యంలో విసృతంగా తనిఖీలు చేస్తున్నారు. జమ్మికుంట పట్టణానికి రైల్వే రవాణా సౌకర్యం ఉండడంతో ఇటు మహారాష్ట్ర, అటు హైద్రాబాద్ ప్రాంతాల నుండి ఈ ప్రాంతానికి దిగుమతులు చేసే అవకాశాలు ఉండడంతో పోలీసులు ముందస్తుగా రైల్వే స్టేషన్‌లో సాధారణ ప్రయాణికుల మాదిరిగా సివిల్ డ్రెస్సులలో సంచరిస్తున్నారు. పట్టణానికి నలువైపుల వచ్చి, పోయే వాహనాలను రేయి, పగలు అని తేడా లేకుండా తనిఖీలు చేస్తున్నారు. యువతకు మత్తు పదార్ధాలు సరఫరా చేసే వారిని పట్టుకుని, చట్టపరంగా కేసులు నమోదు చేసి, జైళ్లలో ఊసలు లెక్కపెట్టిస్తామని సిఐ వరంగంటి రవి హెచ్చరిస్తున్నారు. వచ్చి, పోయే వాహనాలను తనిఖీలు చేస్తుండగా, సరైన పత్రాలు లేని వాహనాలను అదుపులోకి తీసుకుంటున్నారు. ఎట్టి పరిస్థితుల్లో నూతన సంవత్సర వేడుకల్లో మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిఐ వరంగంటి రవి హెచ్చరికలు జారీ చేస్తున్నారు.

## రుణమాఫీ అమలుకాని పంగిడిపల్లి రైతులు ఒంటి కాలుపై నిరసన

*కమలాపూర్, ప్రభాత వార్త:*



హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం పంగిడిపల్లి గ్రామానికి చెందిన రైతులు రుణమాఫీ పథకం అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఒంటికాలిపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో కూడా తమకు పూర్తిస్థాయిలో రుణమాఫీ కాలేదని, ఇప్పుడు కూడా 2 లక్షల రుణమాఫీ కాలేదని, ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే ఈ రాష్ట్రంలో రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు రైతులు మీడియాతో మాట్లాడుతూ... రైతులకు 2 లక్షల వరకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తున్నామని, అయితే వారు 2 లక్షల కంటే ఎక్కువ రుణాలు ఉన్న రైతులు రెండు లక్షల పైన ఉన్న రుణాన్ని చెల్లిస్తేనే మాఫీ వర్తిస్తుందని అధికారులు వారికి తెలియజేశారు. ఉన్న అప్పులు తీర్చేందుకు అధిక వడ్డీలకు రుణాలు తీసుకున్నామని, కానీ ఇంత వరకు రుణమాఫీ అమలు కాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు ఆర్థిక సాయం అందించే రైతుబంధు పథకాన్ని కూడా అమలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం తన వాగ్దానాలను నెరవేర్చడంలో విఫలమైందని, దీంతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. రుణ విముక్తి, తమ జీవనోపాధికి ఆర్థిక సహాయం చేయాలని కోరుతూ రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## లక్ష డప్పులు, వెయ్యి గొంతులు కార్యక్రమ జిల్లా అధ్యక్షుడు ప్రభు, ప్రధాన కార్యదర్శిగా అమూల్య

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*

లక్ష డబ్బులు వెయ్యి గొంతులు కార్యక్రమ జిల్లా అధ్యక్షుడిగా అంబాల ప్రభాకర్ (ప్రభు), ప్రధాన కార్యదర్శిగా అమూల్య లను ఎన్నుకున్నారు. ఎస్సి ఏబిసిడి వర్గీకరణ కోసం 30 ఏళ్లుగా సుదీర్ఘ పోరాటం చేసి వర్గీకరణ సాధించిన మహా యోధుడు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో మాదిగల సత్తా ఏంటో వర్గీకరణ వ్యతిరేకులకు, వర్గీకరణ విషయంలో నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వానికి తెలియజేయడం కోసం లక్ష డప్పులు, వెయ్యి గొంతులు మహా కళా ప్రదర్శన ఫిబ్రవరి 3న హైదరాబాద్ లో జరుగున్నుది. ఈ కార్యక్రమం రాష్ట్ర అధ్యక్షులు కవి గాయకులు ఏపూరి సోమన్న సారాధ్యంలో ఆ మహత్తర కార్యక్రమానికి జనవరి 3 నుండి 10 జిల్లాల వ్యాప్తంగా ప్రచార రధాలు ప్రచార రథాలతో గ్రామ గ్రామాన ఉన్నటువంటి చైతన్య పరుస్తూ ఎస్సి ఏబిసిడి వర్గీకరణ అందుకనే ఉన్నదని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో వెంటనే అమలుపరిచే విధంగా శనివారం కరీంనగర్ ప్రెస్ భవన్ లో లక్ష డప్పులు కార్యక్రమం రాష్ట్ర కో ఆర్డినేటర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జీ రామంచ భారత్ ఆధ్వర్యంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కరీంనగర్ జిల్లా అధ్యక్షుడుగా అంబాల ప్రభాకర్ (ప్రభు) ఉపాధ్యక్షులుగా పుల్ల వెంకన్న, గసిగంటి కుమార్, కొండ్ర వెంకటస్వామి, నమిండ్ల కర్ణాకర్, ప్రధాన కార్యదర్శిగా కోటి అమూల్య, సహాయ కార్యదర్శిలుగా పుల్ల శ్రావణ్, అంబాల శ్రీరాములు, భువనగిరి బాల తిరుపతి, భక్తుల అశోక్ లను నియమించడం జరిగింది. నియమకానికి కృషి చేసిన లక్ష డబ్బులు వెయ్యి గొంతుల కార్యక్రమం రాష్ట్ర కోఆర్డినేటర్ ముక్కెర సంపత్, ఒల్లాల వాణి, ఎంఎస్పి రాష్ట్ర కో ఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఎమ్మార్పీఎస్, ఉమ్మడి జిల్లా ఇంచార్జీ రుద్రారపు రామచంద్ర, రాష్ట్ర నాయకులు మారపల్లి శ్రీనివాస్, రేణిగుంట్ల సాగర్, జిల్లా అధ్యక్షులు బెజ్జంకి అనిల్, తునికి వసంత్, జగిత్యాల రాజన్న సిరిసిల్ల పెద్దపల్లి ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలీల ఐక్యతను చాటుదాం

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*



సమాజంలో నిరుపేదలైన పద్మశాలీల ఐక్యతను సమాజానికి చాటుదామని పలువురు పద్మశాలి కుల సంఘాల నాయకులు పేర్కొన్నారు. ఆదివారం హుజురాబాద్ మండలం ఇందిరానగర్ - శాలపల్లి గ్రామంలో పద్మశాలి విగ్రహ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా ఈ సందర్భంగా చేనేత కార్మికుల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మిఠాయిలు పంచిపెట్టారు. పద్మశాలీలు ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలని, వివిధ గ్రామాల్లో చేనేత కార్మికుల విగ్రహాలను ప్రతిష్టించుకోవాలని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. చేనేత కార్మికుడి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం పట్ల శాలపల్లి గ్రామస్తులను అభినందించారు. వీరి స్పూర్తితో పలు ప్రాంతాల్లో విగ్రహాల ఏర్పాటుకు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం అధ్యక్షులు వేముల రమేష్, టిఆర్పిఎస్ జిల్లా కో కన్వీనర్ చిలుకమారి శ్రీనివాస్, హుజురాబాద్ మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు సంగెం సత్యనారాయణ, నాయకులు ఆడెపు సమ్మయ్య, కొక్కుల సమ్మయ్య, గుండేటి దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శిగా సాయి

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

తెలంగాణ చేనేత ఐక్య వేదిక పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శిగా హుజురాబాద్ కు చెందిన కుడికాల సాయి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలి కులస్తుల ప్రయోజనాల కోసం కృషి చేస్తానని, వారి అభ్యున్నతి కోసం పాటుపడుతూ సేవలు అందిస్తున్నానని అన్నారు.

# హుజూరాబాద్ వార్త

## ఘనంగా ప్రపంచ మాదిగ దినోత్సోవం

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*



ఆదివారం హుజురాబాద్ పట్టణంలో ప్రపంచ మాదిగ దినోత్సోవం సందర్భంగా అంబేద్కర్ విగ్రహంకు ఎంఈఎఫ్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఫోరం నాయకులు మాట్లాడుతూ భారతదేశంలో అత్యధికంగా 22 కోట్లు జనాభా కలిగిన ఏకైక జాతి మాదిగలని, మాదిగలకు జనాభా దామాషా ప్రకారం విద్యా, ఉద్యోగ, రాజకీయ అవకాశాలు దక్కాలని అన్నారు. మాదిగల జనాభా దామాషా ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేసి మాదిగలకు 10 శాతం రిజర్వేషన్లను కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, బాలింతలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల రత్నం, ప్రధాన కార్యదర్శి రొంటాల సుమన్, బొడిగ మల్లయ్య, తునికి సమ్మయ్య, మట్టెడ ప్రకాష్, వేల్పుల ప్రభాకర్, డాక్టర్ తడికమల్ల శేఖర్, మోరే సతీష్, రాం రాజేశ్వర్, రాం సారయ్య, మేకల మల్లేష్, అంబాల రవీందర్, ఇమ్మడి కమలాకర్, రుద్రారపు రవి తేజ, మానేటి సంపత్, గాజుల సంపత్, మొలుగూరి కొమురయ్య, బొడ్డు ఐలయ్య, అరికిళ్ళ ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం

### -- బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి

*వీణవంక, ప్రభాత వార్త:*



క్రీడాకారులకు క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యం పెంపొందుతాయని బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. నెహ్రూ యువ కేంద్ర కరీంనగర్, యువ చైతన్య (ఫ్రెండ్స్) యూత్ క్లబ్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో వాలీబాల్, కబడ్డీ, రన్నింగ్, షాట్ పుట్ పోటీలను ఆదివారం బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, ఎర్రబెల్లి సంపత్ రావు, నరసింహరాజు, సీనియర్ వాలీబాల్ క్రీడాకారుడు కన్న రమేష్ లు కలిసి ప్రారంభించారు. సుమారు 20 క్రీడా జట్లతో పాటు 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యువ చైతన్య (ఫ్రెండ్స్) యూత్ క్లబ్ అధ్యక్షులు కర్రే నాని, రాయనవేని తిరుపతి, దూలం నరేష్, గోనెల పెద్దులు, నల్లవెల్లి శంకర్, కిరణ్, పూదరి కుమార్, దూలం సురేష్, ప్రశాంత్, రాము, అనిల్, హరీష్, గణేష్, రాజు, మురళి, వివిధ గ్రామాల క్రీడాకారులు, క్రీడా అభిమానులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దానల్లోకెల్ల అవయవదానం గొప్పది..!

- నేత్ర, దేహదాతకు నివాళ్ళు
- ఘనంగా సంస్మరణ సభలో తండ్రి స్ఫూర్తితో కూతురు సైతం దేహదానంకు అంగీకారం
- కుటుంబానికి సదాశయ, లయన్స్ క్లబ్ అభినందన పత్రం





గోదావరిఖని ,ప్రభాతవార్త: అన్ని దానాల్లోకెల్ల అవయవదానం గొప్పదని పలువురు ప్రతినిధులు పిలుపునిచ్చారు. గోదావరిఖనిలోని 8వ కాలనీకి చెందిన దాసారపు మోహన్ అనే వ్యక్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన నేత్రాలను దానం చేసి ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించడంతోపాటు మృతదేహాన్ని సైతం సిమ్స్ మెడికల్ కాలేజీకి కుటుంబ సభ్యులు దానం చేసి స్ఫూర్తిగా నిలిచారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆదివారం సదాశయ ఫౌండేషన్, కమాన్ పూర్ లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో మోహన్ సంస్మరణ సభను మృతుని నివాసంలో నిర్వహించారు. ముందుగా రెండు నిమిషాలు మౌనం పాటించి, నేత్ర, దేహదాతకు ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా సదాశయ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షుడు సానా రామకృష్ణా రెడ్డి, జాతీయ కార్య దర్శి లింగమూర్తి, ప్రచార కార్యదర్శి కె. ఎస్.వాసు, జిల్లా మహిళా అధ్యక్షురాలు వెల్దీ కవిత, ఆనంత రాములు, పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమారస్వామి, గోదావరి కళా సంఘాల సమాఖ్య అధ్యక్షుడు కనకం రమణయ్య తదితరులు మాట్లాడారు. నేత్ర, అవయవ, శరీర దానంపై అవగాహన కల్పించారు. అపోహలు, మూఢనమ్మకాలు వీడి అందరూ ముందుకు రావాలని కోరారు. మృతుని భార్య ఏవీ రమణ, కూతురు, అల్లుడు డాక్టర్ వినిషా, అవినాష్, కూతురు అశ్విని దుఃఖంలో కూడా మోహన్ నేత్రాలను, పార్థివ దేహాన్ని దానం చేసి అందరికీ స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు అభినందన పత్రాన్ని అందజేసి అభినందించారు. మృతుడు మోహన్ ను స్మరించుకుంటూ వేదికపై కళాకారుల బృందం పాటలు పడుతుంటే.. కుటుంబ సభ్యులతోపాటు పలువురు కంటతడి పెట్టారు. తండ్రి స్ఫూర్తితో కూతురు దేహ దానంకు అంగీకారం తండ్రి సంస్మరణ సభలో చిన్న కూతురు అశ్విని తండ్రిని స్ఫూర్తిగా తీసుకుంది. తన మరణానంతరం కూడా తన తండ్రిలాగే నేత్ర, అవయవ, శరీర దానం చేస్తానని అంగీకారాన్ని వేదికపై ప్రకటించింది. అశ్విని తీసుకున్న స్ఫూర్తిదాయకమైన నిర్ణయాన్ని కుటుంబ సభ్యులతోపాటు బంధువులు, సదాశయ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ప్రతినిదులు అభినందించారు. ఈ కార్యక్రమములో పలు సంఘాల ప్రతినిధులు లెనిన్, వాసు, దప్పు శంకర్ తదితరలు పాల్గొన్నారు.

## ఉల్లాసంగా... ఉత్సాహంగా పూర్వ విద్యార్థుల కలయిక

గోదావరిఖని,ప్రభాత వా ర్త:





రామగుండం నగరపాలక సంస్థ పరిధి 9వ డివిజన్ జనగామలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(పెద్దబడి) లో 199293 పదోతరగతికి చెందిన పూర్వవిద్యార్థులు ఆదివారం పాఠశాలలో నిర్వహించుకున్న... సమ్మేళనంలో 31 ఎళ్ల అపూర్వ కలయికతో చిన్నప్పుడు చదువుకున్న రోజుల నాటి మధురజ్ఞాపకాలను ఒకరినొక్కరు పంచుకున్నారు.ఇన్నేళ్ళ తరువాత కలుసుకున్న వారు పూర్వ రోజుల్లో గడిచిన ఎన్నో మరపురాని అనుభూతులను నెమరేసుకుంటూ ఆహ్లాదకరమైన వాతావరణంలో పొద్దంతా ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు.31 ఏళ్ల తరువాత కలిసిన వారంతా మరో ముప్పై ఏళ్లైనా గుర్తుండేలాగ ఆత్మీయతను పంచు కున్నారు. ఈ కలయికలో విద్యాబుద్ధులు నేర్పిన గురువులు పీ భూమయ్య, జీ కిషన్ రావు, సయ్యద్ సలీం, ఆర్ విశ్వనాథలను శాలువలతో ఘనంగా సన్మానించి పాదాభివందనం చేశారు. ఇక్కడ పూర్వ విద్యార్థులు సతీశ్ బాబు, చంద్రశేఖర్, హరిబాబు, జీ లక్ష్మణ్, ఎండీ రజాక్, ఎస్ రమేశ్, వొజ్జల వెంకటేశ్వర్లు, జనగా మరవి, శరవందు, ఊర్మిళ, గౌసియాబేగం, రజిని, పద్మ, శరవందు, శ్రీవాణి, తదితరులు ఉన్నారు.

## పిఎన్ఆర్ ట్రస్ట్ ద్వారా నిత్యావసర సరుకులు పంపిణీ

గోదావరిఖని ,ప్రభాతవార్త:



పట్టణంలోని పరశురాం నగర్ కు చెందిన దాసరి నర్సయ్య అనే వ్యక్తి ఈనెల 15వ తేదీన కాలుజారి కిందపడడం వల్ల గాయపడి, గడిచిన రోజున గవర్నమెంట్ హాస్పిటల్లో ఆపరేషన్ చేయించుకున్నాడు. ఈ సమయంలో, తన తండ్రికి సహాయం చేస్తూ కుమారుడు దాసరి శ్రీహరి కూడా జారిపడి, తన ఎడమకాలు మడిమ విరగడం జరిగింది.వారి ఆర్థిక పరిస్థితి బాగాలేకపోవడంతో, పి.ఎన్.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ఆదివారం వారిని పరామర్శించి, వారికి 25 కేజీల బియ్యం, నిత్యవసర వస్తువులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు పెండ్రు. డిల్లైట్ రెడ్డి, జనరల్ సెక్రటరీ మారం. రాజ్ కుమార్ యాదవ్, ట్రెజరర్ పెండ్రు. జీవన్ రెడ్డి, వాలెంటీర్లు నూతన్, రమేష్, స్వామి పాల్గొన్నారు.

## స్ఫూర్తి ప్రదాతలుపూలే అంబేద్కర్‌లు

- సకలజనులకు భారత రాజ్యాంగమే దిక్సూచి
- టీబీజీకేఎస్ కేంద్ర కమిటీ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, టీబీజీకేఎస్ ఆర్ జీ.వన్ ఉపాధ్యక్షులు వడ్డపల్లి
- శంకర్‌ఘనంగా పూలే అంబేద్కర్ జ్ఞానమాల

గోదావరిఖని ,ప్రభాతవార్త:



ప్రపంచానికి జ్ఞానం అందించిన మహాత్మ జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, లు సకలజనులకు స్ఫూర్తి ప్రదాతలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి, ఆర్జీ.వన్ ఉపాధ్యక్షులు వడ్డేపల్లి శంకరులు అన్నారు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, ఆలయ ఫౌండేషన్, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం గోదావరిఖని పట్టణంలోని, మహాత్మ జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమం నిర్వహించారు,

# పెద్దపల్లి వార్త

## టి బి జి కే ఎస్ కార్యకర్తల సమావేశం

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖని టి బి జి కే ఎస్ కేంద్ర కార్యాలయంలో జీడికే 11 వ ఇంక్లైన్ కార్యకర్తల సమావేశం ఆదివారం జరిగింది. దీనికి ముఖ్య అతిథిలుగా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమురయ్య లు పాల్గొన్నారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణిలో కార్మికులకు అనేక హక్కులు సాధించడంతో పాటు కార్మికుల సమస్యల



పరిష్కారానికి కృషి చేయడం జరిగింది జాతీయ కార్మిక సంఘాలు పోగొట్టిన ప్రధానమైన... డిపెండెంట్ ఎంప్లాయిమెంట్ ను సాధించి యువ కార్మికులకు అండగా నిలబడడం జరిగింది తద్వారా వారి జీవితాలలో వెలుగులు నింపిన ఘనత తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ది. కార్మికుల కోసం బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ గారు ఎనలేని కృషి చేశారన్నారు.అధికారంలో లేకపోవడం వలన కార్మికుల సమస్యలు పరిష్కారం కాకుండా పోయాయి బొగ్గుగనులను ప్రైవేట్ పరం చేసే కేంద్ర ప్రభుత్వ కుట్రలకు మద్దతు ఇచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్నదన్నారు. ఈ నేపథ్యంలో కార్మిక సమస్యల పరిష్కారం కోసం.. వారి హక్కులు కాపాడేందుకు తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం చిత్తశుద్ధితో పోరాటం చేస్తుంది అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా టీబీజీకేఎస్ జీడికే 11 ఇంక్లైన్ పిట్ కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది పిట్ కార్యదర్శి గా వాసర్ల జోసెఫ్ ను,అసిస్టెంట్ పిట్ కార్యదర్శిగా చంద్రు శ్రీనివాస్ ను,డివిజన్ కార్యదర్శులుగా పల్లె సురేందర్,సాయిచరణ్ లను ఎన్నుకున్నారు.కేంద్ర కార్యదర్శి మోదుంపల్లి రాజేశం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కేంద్ర అధికార ప్రతినిధి పర్లపెల్లి రవి, డివిజన్ ఉపాధ్యక్షులు వడ్డేపల్లి శంకర్, కేంద్ర కోశాధికారి ఎల్.వెంకటేష్, చెల్పూరి సతీష్,కొండ్ర అంజయ్య పర్లపెల్లి అభిషేక్,బొగ్గుల సాయి, మీస రాజు, తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మార్పీఎస్ మండల కమిటీ నియామకం

ప్రభాతవార్త ఎలిగేడు:



ఎలిగేడు మండల ఎంఆర్పిఎస్ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా లాలపల్లి గ్రామానికి చెందిన బాసంపెల్లి శ్రీనివాస్ ఉపాధ్యక్షులుగా బాసంపల్లి వినోద్ జల్లి రమేష్ మల్లారపు మహేందర్ ప్రధాన కార్యదర్శిగా కప్పంపల్లి సంపత్ అధికార ప్రతినిధిగా ఆసంపల్లి శంకర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి అబాకాస్ పోటీలకు అక్షయ విద్యార్థి ఎంపిక

చొప్పదండి ప్రభాతవార్త

మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలోని అక్షయ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థి బండారి రోహిత్ అబాకస్ పోటీలలో జూనియర్ విభాగం లో జోనల్ స్థాయిలో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ తమ్మడి శ్రీమతి తెలిపారు ఈ మేరకు కరీంనగర్లో ఆదివారం విశ్వం ఎడ్యుకేట్ ఆధ్వర్యంలో అబాకస్ పోటీలను నిర్వ హించారు నాలుగు జిల్లాలను కలిపి జోనల్గా ఎంపిక చేసి పోటీలను నిర్వ హించగా అర్న కొండ గ్రామంలోని అక్షయ పాఠశాల విద్యార్థి బండారి రోహిత్ అబాకాసులో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికు ఎంపి కయ్యారు ఈ సందర్భంగా కరస్పాండెంట్ తమ్మడి కనకరాజు ప్రిన్సిపల్ తమ్మడి శ్రీమతి ఆ విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో కార్పొరేట్ దీటుగా తాము విద్యను అందిస్తున్నామని అన్నారు ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు.




# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

చొప్పదండి : ప్రభాతవార్త



చొప్పదండి మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 1991 92 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం గ్రామంలోని వెంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలోని ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అప్పటి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుర్మా చలం వెంకటరంగయ్య, ఉపాధ్యాయులు విష్ణు ప్రకాష్, అశోక్ రెడ్డి, రంగా చార్యులు హాజరుకాగా, పూర్వ విద్యార్థులు వారిని ఘనంగా సన్మా నించారు. అప్పటి ప్రధాన ఉపాధ్యాయులు కూర్మాచలం వెంకటరంగయ్య మాట్లాడుతూ 30 సంవత్సరాల తర్వాత ఉపాధ్యాయులను గుర్తుంచుకొని సన్మానించడం ఆనందంగా ఉందన్నారు తాము విద్య బోధించిన విద్యార్థులు ఉన్నత స్థితికి ఎదిగినప్పుడు మాకు ఎంతో ఆనందదాయకంగా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను పంచుకున్నారు. ఉపాధ్యాయులను వారు ఘనంగా సన్మానించారు. తమ గురువులు నేర్పిన బోధన తమకు ఆదర్శంగా నిలిచిందని పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో 91 92 పదవ తరగతి పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# డాక్టర్ అంకూస్ చూపు సజీవం

-- నేత్ర దానంతో ఇద్దరి అంధుల జీవితాల్లో వెలుగు



**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** జమ్మికుంట పట్టణంలోని వీణవంక రోడ్ లో నివాసం ఉంటున్న డాక్టర్ జీడి అంకూస్ ఆదివారం ఉదయం గుండె పోటుతో మృతి చెందగా కిరణ్(ఉషా కిరణ్ ఫోటో స్టూడియో) అందించిన సమాచారం మేరకు వంగల రమేష్ జిరాక్స్, 29 వ వార్డు కౌన్సిలర్ రావికంటి రాజు యోగ గురువు నరహరి, నేత్రదానం పై వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించగా కుటుంబ సభ్యులు ఒప్పుకోవడంతో యోగా గురువు సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మచ్చగిరి నరహరి ఆధ్వర్యంలో వరంగల్ ఎల్వీపి టెక్నీషియన్ రాజేంద్ర ప్రసాద్ సహకారంతో నేత్ర సేకరణ చేసి హైదరాబాద్ ఎల్వీపి ఐ బ్యాంక్ పంపించారు. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన భార్య కటుకూరి స్వరూప, కుమారుడు సందీప్, కూతుర్లు శిల్పా, రుతీషా, సహకరించిన వంగల రమేష్ జిరాక్స్, గర్రెపల్లి వెంకటేశ్వర్లు (డీలర్) చిదురాల శ్రీనివాస్, చిటికెశి శివనందయ్య, కిరణ్(ఉషా కిరణ్ ఫోటో స్టూడియో) బంధుమిత్రులకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, ప్రచార కార్యదర్శి వాసు, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు నరహరి లగిశెట్టి చంద్రమౌళి, బంధు మిత్రులు అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.



# ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి కృషితో నాంపల్లి మండలం అభివృద్ధిపథంలోకి

...మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్‌రెడ్డి

**నాంపల్లి,డిసెంబర్29,ప్రభాతవార్త:**



మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కృషితో నాంపల్లి మండలం అభివృద్ధిపథంలో దూసుకు పోతుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్‌రెడ్డి అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలో ప్రజాపాలనలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు జరిగియాని, అందులో భాగంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నియోజకవర్గానికి అధిక నిధులు కేటాయించి అన్నివిధాలుగా అభివృద్ధి చేయడంలో కృషి చేస్తున్నారు. నాంపల్లి మండలానికి అనేక అభివృద్ధి పనులు మంజూరు అయ్యాయని తెలిపారు.నాంపల్లి పట్టణంలో నాలుగు లైన్ల రోడ్డు,డ్రైనేజీ, సెంట్రల్ లైటింగ్ పనులకు 32.5 కోట్లు ,సుంకిశాల ఆర్అండ్‌బి రోడ్డు నుండి వయా ముష్టిపల్లి సాగర్ హైవేకు 14 కోట్ల నిధులు కేటాయించడం జరిగిందని,ఇడికుడా నుండి సుంకిశాల వయా నాంపల్లి ఇరువైపులా సైడ్ డ్రైన్స్‌కు 21 కోట్లు,ఇడికుడా నుండి ముష్టిపల్లి వరకు బ్రిడ్జిల నిర్మాణానికి 17 కోట్లు,ఆర్అండ్‌బి రోడ్లకు మొత్తం 109.5 కోట్ల నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు.అదేవిధంగా పిఆర్‌రోడ్లు చిట్టెంపాడు,తిరుమలగిరి సిఆర్ఆర్ 2.80కోట్లు,గట్టుమల్లేపల్లి టూ తుమ్మలపల్లికి 2.60 కోట్లు,కేతేపల్లి టూ తిరుమలగిరి 1.5,సుంకిశాల ఆర్అండ్‌బి రోడ్డు టూ బిటి పురం సిఆర్ఆర్ 1.35 కోట్లు నిధులతో రోడ్డు పనులు జరుగుతున్నట్లు వెల్లడించారు.పంచాయతీ రాజ్ రోడ్లకు మొత్తం 10.85 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఎంజిఎన్ఆర్ఈజిఎస్ నిధులతో మండలంలో సిసిరోడ్లు,అంగన్వాడీ,జిపి బిల్డింగ్‌కు 2.20 కోట్లు, సిడిఎఫ్ ఎమ్మెల్యే నిధులత నుండి నీటి సరఫరా, బ్యాలెన్స్‌భవనాల పనులు మోడల్ స్కూల్ కిచెన్ షెడ్ పనులకు 1కోటి,ఎంపి నిధులనుండి స్ట్రీట్ లైట్స్‌కు 9లక్షల నిధులు కేటాయించినట్లు,,సబ్ స్టేషన్లు, మరమ్మత్తులు కొత్త లైన్లు,ట్రాన్స్‌ఫార్మర్ల లూజ్ లైనులు తదితర విద్యుత్ సంబంధిత సమస్యల కోసం14.5 కోట్ల నిధులు, అదేవిధంగా మన ఊరు మనబడి కోసం మండలం లో 3కోట్లు కేటాయించి నాంపల్లి మండలంలో అభివృద్ధి పనులు చేపట్టినట్లు,అంతేకాకుండా సిఎంఆర్ చెక్కులు 5947500,ఎల్వోసి 10లక్షలు మంజూరు చేయడం జరిగిందని రవీందర్‌రెడ్డి తెలిపారు.ఈ సంవత్సర కాలంలో మండల అభివృద్ధి పనుల కోసం మొత్తం 141,83,47,500 నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ఇవేకాకుండా పలు అభివృద్ధి పనులు ఎమ్మెల్యే చొరవతో వేగవంతంగా జరుగు తున్నాయని తెలిపారు.మండల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ముఖ్య నాయకులు,సీనియర్ నాయకులు, అభిమానుల తరుపున ,ప్రజలతరుపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామని కత్తి రవీందర్‌రెడ్డి అన్నారు.




# హిందువులకు కొత్త సంవత్సరం ఉగాది

జ్ఞాన సరస్వతి ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి



**చొప్పదండి ప్రభాతవార్త** హిందువులకు కొత్త సంవత్సరం ఉగాది అని చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి తెలిపారు జనవరి 1 ఆంగ్లమాన సంవత్స రమని అది బ్రిటిష్ వారిని అనుసరించి వస్తుందని తెలిపారు కానీ మన తెలుగువారికి హిందువులకి ఉగాది రోజున నూతన సంవత్సరం ప్రారంభమవుతుందని అన్నారు ఉగాది నాడు పంచాంగ శ్రవణముతో మనం ముందుకు సాగుతామని తెలిపారు హిందువులంతా ఆంగ్లమాన సంవత్సరాన్ని జరుపుకో వద్దని ఉగాది పండుగను గొప్పగా జరుపుకొని దేవుని కృపకు పాత్రులు కావాలని కోరారు డిసెంబర్ 31 రోజున యువత చేపట్టే ఆనందోత్సవాలు సరైనవి కావనిసూచించారు

# రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలకు గంగాధర విద్యార్థిని

గంగాధర..ప్రభాత వార్త

గంగాధర మండలకేంద్రంలో ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థిని సయ్యద్ హనీఫా సి యం కప్ రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలకు ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్ బాబు శ్రీనివాస్ తెలిపారు ఈ నెల 30వ తేదీనుండి జనవరి 2వ తేదీ వరకు వరంగల్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనుచున్నారని తెలిపారు రాష్ట్ర స్థాయి కి ఎంపికైన హనీఫా ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి అనిత కుమారి మరియు ఉపాధ్యాయ బృందం అభిందించారు

# డాక్టర్ అంకూస్ అకాల మృతి పేద ప్రజలకు తీరని లోటు

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



జమ్మికుంట ప్రాంతంలోని నిరు పేదలకు విశేష సేవలను అందించిన డాక్టర్ అంకూస్ ఆదివారం ఉదయం గుండెపోటుతో మృతి చెందడం అత్యంత బాధా కరమని, ఆయన మృతి పేద ప్రజలకు తీరని లోటని దళిత నాయకులు అన్నారు. డాక్టర్ అంకూస్ పార్థివ దేహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ అంకూస్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి తెలంగాణ రాష్ట్ర కో ఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి, రుద్రారపు రామచంద్రం, తునికి వసంత్, వెయ్యి గొంతులు లక్ష దప్పులు మహా ప్రదర్శన నిర్వాహణ కమిటీ తెలంగాణ రాష్ట్ర కో ఆర్డినేటర్ రామంచ భారత్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అంబాల ప్రభాకర్ (ప్రభు) తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అభిలాష్ నాయక్ జన్మదిన వేడుకలు

డిండి, డిసెంబర్ 29, ప్రభాతవార్త

డిండి మండల కేంద్రంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ కుమారుడు నేనావత్ అభిలాష్ నాయక్ జన్మదిన వేడుకలను మండల యువజన విభాగం అధ్యక్షులు గడ్డమీది సాయి ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం ప్రైమరీ హెల్త్ సెంటర్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పోల వెంకటేష్, బాదమోని శ్రీనివాస్ గౌడ్ వావిళ్ళ సాలయ్య, పాలెం లక్ష్మణ్, మందుల పోషాలు, ఖాదర్, ఉమ్మర్, కలీం, ఖయ్యూమ్, రఘుమారెడ్డి, బాలయ్య, సాయిబాబు, కిట్టు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

## -50 సంవత్సరాల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు

వేములవాడ రూరల్ ప్రభాతవార్త :






డిసెంబర్ 29: వేములవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను అభివృద్ధి పరచాలని రిటైర్డ్ హిందీ టీచర్ వాసాలమర్రి విట్టల్ సూచించారు. ఆదివారం వేములవాడ భీమేశ్వర వీధిలోని బాలాంబిక సధనములో జరిగిన వేములవాడ ప్రభుత్వ పాఠశాల1974 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 70 సంవత్సరాలు నుండి ఇక్కడ హైస్కూల్ దాదాపు 50 గ్రామాలకు చెందిన వేలాది మంది విద్యార్థులకు విద్యా బోధన సౌకర్యము కల్పించిందని అన్నారు. ప్రస్తుతము ఉన్న హైస్కూల్లో క్రీడాస్థలము సరిగాలేదని ఆయన అన్నారు. హైస్కూల్ భవనాలను విడదీసి, 1980 ప్రాంతాల్లో సగం వరకు విడదీసి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఇచ్చారని, దీనివల్ల పాఠశాలకు అసౌకర్యంగా మారిందని అన్నారు. జూనియర్ కళాశాలకు కమాన్ రోడ్ లో రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించారని సంబంధించిన ప్రభుత్వ నిధులు బ్యాంకులో డిపాజిట్ గా ఉన్నాయని ఆయన అన్నారు. జూనియర్ కళాశాలను అక్కడికి మార్చి ఈ స్థలాన్ని హైస్కూల్ కు అప్పగించాలని కోరారు. 1984 ఎస్ఎస్సి పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి 50 మంది వరకు హాజరయ్యారు. అప్పటి గురువులు వాసాల మర్రి విట్టల్, రిటైర్డ్ ఎంఈఓ దేవేంద్రం, రిటైర్డ్ హిందీ పండిట్ కామారపు సాంబశివరావు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పూర్వ విద్యార్థులు ఈ ముగ్గురు టీచర్లను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. 50 ఏళ్ల గ్యాప్ అనంతరము ఈ విద్యార్థులు హైస్కూల్ ప్రాంగణానికి వెళ్లి ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయుల సాంబశివుడు, డాక్టర్ పోలాస రమేష్, డాక్టర్ కేశన్నగారి అశోక్ డాక్టర్ శ్రీదేవి, శ్రీమతి పెద్దిశోభ, శ్రీమతి ధనలక్ష్మి, శ్రీమతి రాగంపేట సామ్రాజ్యం, డా. శ్రీనివాస్, వేదాంతం ఉదయశ్రీ, వేములవాడ సింగిల్ విండో వైస్ చైర్మన్ తూమ్ లక్ష్మికాంతారావు, బుట్టా శంకర్, చింతలపల్లి రాజిరెడ్డి, రిటైడ్ పౌర సంబంధాల అధికారి బైరి పూర్ణచందర్, శైలజ, ఎల్ఐసి ఏజెంట్ లక్ష్మీ, నాంపల్లి సింగిల్ విండో చైర్మన్ బి. సల్మాన్ రెడ్డి, రిటైర్డ్ ఎస్సై స, మాదాసు మల్లేశం, సయ్యద్ సాబీర్, తుమ్మ బాల శౌరిరెడ్డి, ప్రముఖ వర్తకులు తమ్మిశెట్టి అశోక్, పుల్లూరు విశ్వనాథం, ఎల్లాల లక్ష్మారెడ్డి దంపతులు, శ్రీమతి కౌసల్య, కమలగారి శ్రీనివాస్, బివి శర్మ, రామతీర్థపు లక్ష్మీరాజ్యం, హిస్టోరియన్ సంకేపల్లి నాగేంద్రశర్మ, తదితరులు పాల్గొన్నారు




## మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాపరామకృష్ణ

వేములవాడ ప్రభాతవార్త:



భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రజలతో పంచుకునే మనకి బాత్ కార్యక్రమానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాపరామకృష్ణ అన్నారు. మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ఆదివారం వేములవాడ పట్టణంలోని భీమేశ్వర గార్డెన్లో వీక్షించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మంకీ బాత్ కార్యక్రమానికి ఎంతో ఆదరణ ఉందన్నారు. భారత దేశ ప్రజలతో మమేకం కావాలని ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. మోడీ సారథ్యంలో దేశం అన్ని రంగాల్లో ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. మన్ కీ బాత్ లో మేక్ ఇన్ ఇండియా కార్యక్రమం ద్వారా భారత్ పవర్ హౌస్ గా తయారైంది అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు ప్రజలు ఉన్నారు.

## రాజన్నను దర్శించుకున్న రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్

వేములవాడ ప్రభాతవార్త:




వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి సన్నిధానాన్ని రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి ఆదివారం దర్శించుకున్నారు. స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు ఆయనకు వేదొక్త ఆశీర్వచనం చేసి, శేష వస్త్రం కప్పి, లడ్డు ప్రసాదం అందజేశారు.

## పలు అభివృద్ధి పనులకు నిధులు విడుదల

వేములవాడ రూరల్ ప్రభాతవార్త :

వేములవాడ నియోజకవర్గ పరిధిలోని వేములవాడ రూరల్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నియోజకవర్గ పరిధిలో నూతనంగా నిర్మించబోయే సీసీ రోడ్ల, సైడ్ డ్రైన్ ల నిర్మాణానికి 2 కోట్ల 8 లక్షల (నిబిళీ)నిధులు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసారు... ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నిధుల మంజూరి కి కృషి చేయడం పట్ల ప్రజల హర్షణ వ్యక్తం చేస్తున్నారు.

## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు

చందుర్తి డిసెంబర్ 29 ప్రభాతవార్త :

చందుర్తి మండలంలో పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నూతనంగా నిర్మించబోయే సీసీ రోడ్ల, సైడ్ డ్రైన్ ల నిర్మాణానికి 3 కోట్ల నిధులు మంజూరైనట్లు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు, నిధులు మంజూరు చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

రుద్రంగి ప్రభాతవార్త:



రుద్రంగి మండల కేంద్రానికి చెందిన జడ్పిహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో 198485 సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు వేములవాడ ఆర్ఆర్ కాలనీలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో సుమారు సుమారు 30 మంది విద్యార్థులు ఐదుగురు పూర్వ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలను నెంబరు వేసుకుంటూ, పూర్వ విద్యార్థిని విద్యార్థులందరూ ఆహ్లాదంగా గడిపారు. అనంతరం గురువుల దీవెనలు అందుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరిపెల్లి అత్తయ్య, కొత్త విట్టల్, పీఈటి లక్ష్మీనారాయణ, చారి, రఘు కిషోర్, విద్యార్థులు చేలకల గంగాధర్ ,పోతు రాజేశం, వెంగళ మల్లేశం, కొక్కుల ప్రభాకర్, ఎం లక్ష్మణరావు, అల్లాడి రమేష్, పిల్లమారపు సుధాకర్, మాడిశెట్టి నవీన్, గంధ్ర ప్రభావతి, బాలె పద్మ, బాలే శోభ, ఏలేశ్వరం శ్రీనివాస్, తిరుకోవెల రాములు, హైమద్ అలీ, గండి నరసయ్య, ఇందు రాములు, బూందిల రాజు రామ్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ ప్రభాతవార్త:



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. భక్తులు పవిత్ర ధర్మ గుండంలో పుణ్య స్థానాలు ఆచరించి క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారి దర్శనానికి రెండు గంటల సమయం పట్టింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు అని ఏర్పాట్లు చేశారు. మాస శివరాత్రి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు..మాస శివరాత్రి సందర్భంగా ఉదయం స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. సాయంత్రం స్వామివారి కల్యాణ మండపంలో 365 మట్టి ప్రమిదలతో వైభవంగా మహాలింగార్చన గావించారు. లింగార్చనలో భక్తులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## ఐదేళ్ల బాలికను కిడ్నాప్ చేసేందుకు యత్నించిన గుర్తు తెలియని వ్యక్తి

### కిడ్నాపర్ ను చితకబాది పోలీసులకు అప్పగించిన స్థానికులు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కేంద్రఓ లోని స్థానిక కొత్త బస్టాండ్ వద్ద ఆదివారం బస్సు దిగి ఆట కోసం చూస్తున్న తల్లి కూతుర్లు గుర్తుతెలియని వ్యక్తి ఐదేళ్ల పాపను ఎత్తుకొని వెళ్తుండడంతో తల్లి చూసి అర్వ్ డంతో అక్కడే ఉన్న



స్థానికులు పట్టుకొని చితక బాది పోలీస్ కుల కు సమాచారం అందించారు. దీంతో అక్కడికి చేరుకున్న పోలీసులు కిడ్నాపర్ను పోలీస్ స్టేషన్ తరలించారు తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

# టి పి టి ఎఫ్ ఫెడరేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:**



జగిత్యాల జిల్లా బీరుపూర్ మండలము లో తెలంగాణ ప్రోగ్రేసివ్ టీచర్స్ ఫెడరేషన (టీపీటీఎఫ్) జగిత్యాల జిల్లా శాఖ 2025 సంవత్సరము టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం బీర్పూర్ మండల కేంద్రంలోని గుట్ట వద్ద అతిథులు ముప్పాల రామచంద్రరావు, సూద కళ్యాణ్ కుమార్, ముక్క శంకర్, మసర్తి రమేష్, మండల విద్యాధికారి సిరప నాగభూషణం,సూద రాజేందర్,ఎనగంటి స్రామాట్, చెరుపూరు సుభాష్ ,ఎడ్ల సుశీన్,రిక్కల ప్రభాకర్ లు ఆవిష్కరించారు. 2025 సం వత్సరము టి పి టి ఎఫ్ టేబుల్ క్యాలెండర్ శ్రీ సాయి సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల వైద్యులు సూద కళ్యాణ్ జగిత్యాల గారి సౌజన్యంతో రూపొందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న టి పి టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బోగ రమేష్ మాట్లాడుతూ..సమగ్ర శిక్ష ఉద్యోగులు గడిచిన 20 రోజులుగా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని చేస్తున్న సమ్మెను ప్రభుత్వం నీరుగార్చాలని చూస్తోందని, కేజీబీవీ పాఠశాలల్లో ప్రభుత్వ ఉపాధ్యాయులతో సర్దుబాటు చేయడాన్ని టిపిటిఎఫ్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, ఇట్టి నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని, ముఖ్యమంత్రి గారు ప్రత్యేకమైన చొరవ తీసుకొని సమగ్ర శిక్ష ఉద్యోగులతో చర్చలు జరిపి, వారి డిమాండ్లను పరిష్కరించాలని, అదేవిధంగా 317 జీవో బాధితులు అందరికి న్యాయం చేయాలని, పెండింగ్లో ఉన్న డిఏలు ఇతర బిల్లులన్నింటిని త్వరితగతిన చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఇట్టి కార్యక్రమంలో టి పి టి ఎఫ్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కొక్కుల రామచంద్రం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల గోవర్ధన్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు పొడవు రఘుపతి యాదవ్ ఫెడరేషన్ సీనియర్ నాయకులు సంగనభట్ల రవీందర్,టి పి టి ఎఫ్ జగిత్యాల జిల్లా నాయకులు చింత వెంకట సత్య ప్రకాష్, ఎక్కలదేవి రవి ,టి నారాయణ, ఆర్ మహేష్,పి రాజ నరసయ్య, జి సత్యనారాయణ, వేముల సుధాకర్,భీమరాజు, వెంకటరమణారెడ్డి, రాజయ్య, వహీద్,గంగయ్య ,పి శ్రీనివాస్ వివిధ మండలాల బాధ్యులు కడారి ప్రకాష్, కృష్ణరాజన్, రాజ్ కుమార్, సుభాష్,రఘుపతి, తిరుపతి,రాజేష్,రాజశేఖర్, రవికుమార్, సంతోష్, అశోక్, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు

## అన్ని దానాల్లోకెల్లా అవయవదానం గొప్పది

**8 ఇంక్లైన్ కాలనీ,ప్రభాతవార్త:**



అన్ని దానాళ్ళోకెళ్ళ అవయవదానం గొప్పదని పలువురు అన్నారు. 8వ కాలనీకి చెందిన దాసారపు మోహన్ అనే వ్యక్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన నేత్రాలను దానం చేసి ఇద్దరు అంధులకు చూపును ప్రసాధించడంతోపాటు మృతదేహాన్ని సైతం గోదావరిఖనిలోని సిమ్స్ మెడికల్ కాలేజీకి కుటుంబ సభ్యులు దానం చేసి స్ఫూర్తిగా నిలిచారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆదివారం సదాశయ ఫౌండేషన్, కమాన్ పూర్ లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో మోహన్ సంస్మరణ సభను మృతుని నివాసంలో నిర్వహించారు. ముందుగా రెండు నిమిషాలు మౌనం పాటించి, నేత్ర, దేహాదాతకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సదాశయ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షుడు సానా రామకృష్ణా రెడ్డి, జాతీయ కార్యదర్శి లింగమూర్తి, ప్రచార కార్యదర్శి కే. ఎస్.వాసు, జిల్లా మహిళా అధ్యక్షురాలు వెల్దీ కవిత, ఆనంతరాములు, పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమారస్వామి, గోదావరి కళా సంఘాల సమాఖ్య అధ్యక్షుడు కనకం రమణయ్య తదితరులు మాట్లాడారు. నేత్ర, అవయవ, శరీర దానంపై అవగాహన కల్పించారు. అపోహాలు, మూఢనమ్మకాలు వీడి అందరూ ముందుకు రావాలని కోరారు. మృతుని భార్య ఏవీ రమణ, కూతురు, అల్లుడు డాక్టర్ వినిషా, అవినాష్, కూతురు అశ్విని దుఃఖంలో కూడా మోహన్ నేత్రాలను, పార్థివ దేహాన్ని దానం చేసి అందరికీ స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు అభినందన పత్రాన్ని అందజేసి అభినందించారు. మృతుడు మోహన్ ను స్మరించుకుంటూ వేదికపై కళాకారుల బృందం పాటలు పడుతుంటే.. కుటుంబ సభ్యులతోపాటు పలువురు కంటతడి పెట్టారు. తండ్రి స్ఫూర్తితో కూతురు దేహ దానంకు అంగీకారం... తండ్రి సంస్మరణ సభలో చిన్న కూతురు అశ్విని తండ్రిని స్ఫూర్తిగా తీసుకుంది. తన మరణానంతరం కూడా తన తండ్రిలాగే నేత్ర, అవయవ, శరీర దానం చేస్తానని అంగీకారాన్ని వేదికపై, వాసు, డప్పు శంకర్ తదితరలు పాల్గొన్నారు. గోదావరిలో దూకి ఆత్మహత్య

**8 ఇంక్లైన్ కాలనీ, ప్రభాతవార్త:**

గోదావరిఖని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి గోదావరిఖని వద్ద గోదావరి వంతెన పై నుంచి నదిలో దూకి ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. టూ టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గోదావరిఖని గణేష్ నగర్ కు చెందిన నాగవెల్లి సత్యనారాయణ (58) అనారోగ్యంతో బాధపడుతూ మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. ఈ మేరకు మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు టూ టౌన్ ఎస్ఐ అహ్మదుల్లా తెలిపారు.

## కరాటే టోర్నమెంట్‌లో రామగుండం విద్యార్థుల ప్రతిభ

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



ఆదివారం బెల్లంపల్లి లోని ఆర్య వైశ్య భవన్ లో నేషనల్ లెవెల్ కరాటే ఛాంపియన్షిప్ 2024 25 ఈ టోర్నమెంట్ లో పలు రాష్ట్రాల నుండి విద్యార్థిని విద్యార్థులు పాల్గొనగా పెద్దపల్లి జిల్లా గోదావరిఖని కి చెందిన జపాన్ షిటోరియో కరాటే స్కూల్ విద్యార్థిని విద్యార్థులు కటాస్ విభాగం లో బంగారు, వెండి, కాంస్య పతకాలు సాధించారు. కలర్ బెల్ట్స్ కాటాస్ విభాగంలో కార్తికేయన్, (బంగారు పతకం ) వాస్య శ్రీ (బంగారు పతకం) లక్ష్మి ప్రియ (వెండి పతకం ) దీ. అక్షిత్( కాంస్య పతకం) దీ. అనన్య (కాంస్య పతకం) । శివాశిష్ (కాంస్య పతకం) జశ్రిత (వెండి పతకం ) ప్రభవ్ (వెండి పతకం ) వి. మితాలి (వెండి పతకం ) బి. ప్రజ్ఞ శ్రీ (వెండి పతకం ) ప్రవో ప్రతియ పటేల్ (వెండి పతకం) లీ. తనుష్ (వెండి పతకం ) నిహాల్ నందన్( వెండి పతకం ) సాధించారు.ఈ నేషనల్ కరాటే టోర్నమెంట్ లో పతకాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను మరియు కోచ్ కరాటే శ్రీనివాస్ ను జపాన్ షిటోరియో కరాటే స్కూల్ ప్రెసిడెంట్ తగరపు శంకర్, జపాన్ షిటోరియో కరాటే స్కూల్ సెక్రెటరీ ఎం రమేష్, సీనియర్ ఇన్స్పెక్టర్స్ ఎస్ శ్రీనివాస్, శ్రావణ్ కుమార్ పటేల్, నిదిష్ కుమార్, రోహిత్ కుమార్, సంజన, శుభశ్రీ, అభిజ్ఞ,స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ బాణేష్ రావు స్పందన క్లబ్ సెక్రటరీ వీరవిహార్ , చిరంజీవి ఆదిత్య, వంశీకృష్ణ, తల్లిదండ్రులు ప్రత్యేకంగా అభినందించారు.

## గురువుకు నివాళ్ళర్పించినా ఎంపి రవిచంద్ర

**ఇనుగుర్తి,డిసెంబర్ 29, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఎంతోమంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిన ఇనుగుర్తి వాస్తవ్యులు విశ్రాంత ఉపాధ్యాయులు చింతాపట్టణ గోమరం శ్రీనివాసచార్యులు ఆదివారం తెల్లవారు ఝామున మృతి చెందారు.ఈ విషాదవార్త తెలిసిన వెంటనే శిష్యుడు,ప్రస్తుతం ఎంపి వద్దిరాజు రవిచంద్ర తన పెద్దన్న వద్దిరాజు కిషన్‌తో కలిసి హనుమకొండలోని కెఎల్ఎన్‌రెడ్డి కాలనీ గణేష్ రెసిడెన్సిలోని మృతుడైన గురువు నివాసానికి చేరుకుని గురువు శ్రీనివాసాచార్యులు భౌతికాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళ్ళర్పించి,గురువు సతీమణి పద్మావతి,కుమారులు రవిబాబు, హరిబాబు, కుమార్తెలు శశికళ,విజయలక్ష్మి,వైజయంతిలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.కాగ ఎంపి వెంట పరామర్శించిన వారిలో ఇనుగుర్తి వాస్తవ్యులు వేం రామచంద్రరెడ్డి,వెంకట్‌రెడ్డి,జనార్దన్‌రెడ్డి,ఓం ప్రకాష్ ప్రముఖులున్నారు.

# మంథని వార్త

## సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం

**రామగిరి ప్రభాతవార్త:**



సెంటినరీ కాలనీ సాయిరాం గార్డెన్ లో ఆదివారం సింగరేణి విశ్రాంతి రిటైర్డ్ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంనికి ముఖ్యఅతిథిగా అడ్రియాల జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఇలాంటి సమావేశం, ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఎంతగానో బాగుందని అన్నారు. ఈ సందర్భంగా విశ్రాంతి ఉద్యోగులందరూ తమ డిమాండ్లను సింగరేణి యాజమాన్యం నెరవేర్చాలని కోరుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. రిటైర్డ్ ఉద్యోగి లేదా అతని భార్య మృతి చెందితే ప్రతి ఒక్కరూ రూ.100 ఆర్థిక సహాయం కింద అందించాలని, ఆర్జీ3 లో ఒక రెస్ట్ హాల్ కు భూమి కేటాయించి, నిర్మాణం చేపట్టాలని, పీ.పీ.ఓ కాపీలు విశ్రాంతి ఉద్యోగుల ఫోన్లకు మెసేజ్ అందేలా చూడాలని అన్నారు. సీపీఆర్ఎంఎస్ స్కీము రూ.20 లక్షల ఇన్సూరెన్స్ కు పెంచాలని, ఈ స్కీము అమోంట్ బ్యాలెన్స్ మెసేజ్ ద్వారా తెలియజేయాలని తీర్మానించారు. అదేవిధంగా 1.1.2016 నుండి గ్రాడివిటీ ఇప్పించడానికి ప్రయత్నం చేయాలని, దిగిపోయిన కార్మికులకు ప్రతి ఒక్కరికి 150 గజాల ఇంటి స్థలం ఇవ్వాలని పేర్కొన్నారు.అధికారులకు ఇస్తున్న మాదిరిగా విశ్రాంతి కార్మికులకు సంవత్సరానికి అవుట్ పేషెంట్ కింద రూ 35వేలు ఇవ్వాలని, ప్రతి లాభాల వాటా నుండి 10 శాతం ఇవ్వాలని, పెన్షన్ ప్రతి 3 సంవత్సరాలకు ఒకసారి రివైజ్ చేయాలని, 11వ వేజ్ బోర్డు లో రిటైర్డ్ అయిన ఉద్యోగులకు పెన్షన్, ఏరియర్స్ ఫిక్సేషన్ చేసి, ఏరియర్స్ ఇవ్వాలని, ప్రతి ఏరియాలో ఖాళీగా ఉన్న క్వార్టర్లను విశ్రాంతి ఉద్యోగులకు కేటాయించాలని, విశ్రాంతి ఉద్యోగులందరికీ రేషన్ కార్డు ఇవ్వాలని, ఆరోగ్యశ్రీ కార్డు ఇవ్వాలని వారు తీర్మానించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గౌతమ్ శంకరయ్య, వేగోళపు మల్లయ్య, సురభి ప్రసాద్, రాజ సమ్మయ్య, తోట మొండయ్య, పట్నం సత్యనారాయణ, పగడాల జగదీష్,పాముల శేషగిరి, గజేల్లి. వెంకన్న, చెల్కల జవహర్, కొప్పుల రవీందర్రావు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**రామగిరి ప్రభాతవార్త:**

కమాన్ పూర్ మండలం జులపల్లి గ్రామం లోని శారద విద్యానికేతన్



పాఠశాలలో 2006 2007 సంవత్సరంలో పదవ తరగతి విద్యన భ్యసించిన విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకున్నారు. పూర్వ విద్యార్థులంతా ఒకే చోట చేరి నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్య నేర్పిన గురువులను శాలువాలతో సత్కరించి మెమొంటోలు అందించారు. ఆటపాటలతో ఆనందంగా గడిపారు. అలనాడు పాఠశాలలో చేసిన చిన్ననాటి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నరు.

# అల్ఫోర్స్ లో స్పెక్ట్రమ్ వార్షికోత్సవ వేడుకలు

కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:

విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల అవగాహన ఉండాలని, వాటిలో పాల్గొనేందుకు ఉత్సాహం నింపాలని దీంతో సమాజంలో తగిన గుర్తింపు లభించడమే కాకుండా అవకాశాలు సైతం మెరుగుపడతాయని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, కొత్తపల్లి పురపాలక సంఘం చైర్మన్ రుద్ర రాజు, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి లు అన్నారు.. ఆదివారం కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇటెక్నో టెక్నో పాఠశాలలో ఆట్టహాసంగా నిర్వహించినటువంటి స్పెక్ట్రమ్ (పాఠశాల వార్షికోత్సవ వేడుకలు) కు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు.. ప్రారంభానికి ముందు వారు సరస్వతి మాత విగ్రహానికి పూజా నిర్వహించి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా వైభవాన్ని పెంపొందించడమే కాకుండా ఒత్తిడి నుండి ఉపశమనం పొందుతామన్నారు. విజయవకాశాలను మెరుగు పరచుకోవచ్చని తెలుపుతూ నేటి సమాజంలో సమయం భావం వలన చాలావరకు సాంస్కృతిక కార్యక్రమాలకు సమయం కేటాయించ లేకపోతున్నారని తెలిపారు.. కానీ ప్రతి ఒక్కరూ సమయాన్ని కేటాయించి వాటిలోని మాధుర్యాన్ని స్వీకరించినట్లయితే కార్యకలాపాలు చాలా ఉషారుగా కొనసాగించవచ్చని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో వైభవాన్ని చాటి చెప్పేదందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారాధ్యంలో నిధులను కేటాయిస్తూ కళలను పెంపొందిస్తున్నారని చెప్పారు. అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో నరేందర్ రెడ్డి పర్యవేక్షణలో విద్యార్థులకు చక్కటి విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించడమే కాకుండా ప్రణాళికలను రూపొందిస్తూ వాటి ప్రాముఖ్యతను విద్యార్థులు తెలియజేయడం చాలా గొప్ప విషయమన్నారు. ఇతర విద్యాసంస్థలకు దీటుగా అత్యుత్తమ విద్యను అందిస్తున్నందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు వారు తెలిపారు.. అనంతరం అల్ఫోర్స్ అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు పాఠ్యాంశ ప్రణాళికలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యమిస్తూ పరిరక్షించడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నదని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని చెప్పారు .విద్యాసంస్థల ద్వారా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను చేపట్టడమే కాకుండా సాంస్కృతిక సంస్థలకు అన్ని విధాలుగా చేయూతనిస్తున్నామని అన్నారు.వాటి అభివృద్ధికి పలు ప్రణాళిక రూపొందించి చక్కగా అమలు చేస్తున్నామని పాఠశాల స్థాయిలో విద్యార్థులకు అవకాశాలు కల్పిస్తూ వివిధ స్థాయిలకు ఎంపిక చేస్తూ చేస్తూ విజేతలుగా నిలుపుతున్నామని చెప్పారు. వేడుకలలో భాగంగా విద్యార్థుల ప్రదేశించినటువంటి నృత్యాలు,నాటికలు అనిపించినటువంటి గేయాలు చాలా ఆలోచింపచేసాయి. అదే విధంగా వివిధ పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు అతిథులు బహుమతులు ప్రధానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.






## సమీకృత మార్కెట్ ను సందర్శించిన కమీషనర్ ఫుట్ పాత్ ఎంక్రోజ్ మెంట్స్ తొలగించాలి

### మున్సిపల్ కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్

కరీంనగర్ కార్పొరేషన్,ప్రభాతవార్త:

నగరంలో ఫుట్ పాత్ ఎంక్రోజ్ మెంట్స్ తొలగించాలని నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ అధికారులతో పాటు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది కి కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ ఆదేశాలు జారీ చేశారు. కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధి లో భాగంగా ఆదివారం నగరంలో పర్యటించారు.అధికారులతో కలిసి కలెక్టర్ క్యాంపు కార్యాలయం సమీపంలో గల సమీకృత మార్కెట్ అభివృద్ధి పనులను, నగరంలోని పలు ప్రాంతాల్లో ఫుట్ పాత్ ఎంక్రోజ్ మెంట్లను తనిఖీ చేసి పరిశీలించారు. సమీకృత మార్కెట్ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్ కు ఆదేశించారు. అనంతరం ఫుట్ పాత్ ఎంక్రోజ్ మెంట్స్ పై ట్రాఫిక్ పోలీస్ అధికారులతో చర్చించారు. నగరంలో ట్రాఫిక్ కు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నగరపాలక సంస్థ ద్వారా నిర్మాణం చేసి ఫుట్ పాత్ ఎంక్రోజ్ మెంట్స్ తొలగించాలని ఆదేశించారు. ఈ సంధర్భంగా కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ... నగరంలో ఎక్కడ ఫుట్ పాత్ లను ఆక్రమించిన సంబంధిత వ్యాపారుల పై తగిన చర్యలు చేపట్టాలని టౌన్ ప్లానింగ్ అధికారులతో పాటు ట్రాఫిక్ పోలీస్ సిబ్బందిని ఆదేశించారు. ఫుట్ పాత్ లను ఆక్రమించడం ద్వారా ట్రాఫిక్ ను కు చాలా ఇబ్బందులు కలగడంతో వాటిని తొలగించి ప్రజలకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఫుట్ పాత్ లను ఆక్రమించి వ్యాపారం చేసే వారికి, నగరపాలక సంస్థ నిర్మాణం చేసిన ఫుట్ పాత్ లను ద్వసం చేసిన వారిపై తగిన చర్యలు తీస్కోవాలని సూచించారు. నగరంలో వ్యాపారులు ఎవరు ఫుట్ పాత్ లను ఆక్రమించి వ్యాపారం చేయరాదని సూచించారు. ఫుట్ పాత్ లను ఆక్రమించి వ్యాపారం చేసే దుకాణాలు యజమానుల పై నగరపాలక సంస్థ చట్టం ప్రకారం తగిన చర్యలు తీస్కుంటామని హెచ్చరించారు. మరో వైపు





సమీకృత మార్కెట్ పనులను వేగవంతంగా పూర్తి చేసి త్వరగా ప్రారంభం చేసేందుకు సిద్దం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ అధికారులు, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి రబ్బి క్రీడ పోటీలకు హర్షవర్ధన్ ఎంపిక

### విద్యార్థిని అభినందించిన హెచ్ఎం శ్రీనివాస్..

మానకొండూర్, ప్రభాతవార్త:

మండల పరిధిలోని వెల్ది గ్రామ ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థి బి. హర్షవర్ధన్ జాతీయస్థాయి ఎస్ జి ఎఫ్ రబ్బి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు యూనిస్ పాషా ఆదివారం తెలిపారు. 68వ రాష్ట్రస్థాయి పాఠశాలల రబ్బి క్రీడాలలో అండర్ 14 విభాగంలో ప్రతిభను కనబరిచి జాతీయస్థాయి క్రీడాలకు ఎంపికైనట్లు తెలిపారు. జనవరి ఒకటి నుండి నాల్గవ తేదీ వరకు బీహార్ రాష్ట్రం, పాట్నా లో జరిగే క్రీడా పోటీలలో పాఠశాల నుండి హర్షవర్ధన్ పాల్గొనున్నట్లు తెలిపారు. జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైన బి హర్షవర్ధన్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాపల్లి శ్రీనివాస్, డీఈవో జనార్ధన్ రావు, ఎస్ జి ఎఫ్ కార్యదర్శి వేణుగోపాల్, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

## బ్లూ బెల్స్ లో రోబోటిక్స్ ప్రాజెక్టు ప్రదర్శణ

కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:

కరీంనగర్ లోని హనుమాన్ నగర్ బ్లూబెల్స్ పాఠశాలలో ఆదివారం రోజున యూలో టేక్కి, రోబోటిక్స్ ప్రాజెక్టుల ప్రదర్శన విజయవంతంగా జరిగింది. ఈ విద్యా సంవత్సరంలో కంప్యూటర్ సబ్జెక్టులో భాగంగా కంప్యూటర్స్ సైన్స్ ను పాఠ్యాంశంగా చేర్చి విద్యార్థులకు రోబోటిక్స్, కోడింగ్ ప్రోగ్రాం ఏ విధంగా చేయాలో నేర్పించడం జరిగింది. ఆరవ



తరగతి నుంచి తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ ఈ ప్రోగ్రాం నేర్పిస్తున్నారు. కార్యక్రమంలో దాదాపు 150 మందికి పైగా విద్యార్థులు వివిధ రకాల రోబోటిక్ ప్రాజెక్టులో పొల్యూషన్ బ్యాచ్ బ్లాక్ బుక్ గెస్ట్ కౌంటర్ మొదలగునవి, కోడింగ్ లో భాగంగా క్విజ్ టైం , కాన్వా ఫార్మ్స్ , పైథాన్, హెచ్టిఎమ్ఎల్, ఇంటర్నెట్ సేఫ్టీ, ప్రాఫిట్ అండ్ లాస్ క్యాలిక్యులేటర్ మొదలగునవి ప్రోగ్రాంలో తయారు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా క్వాలిటీ కోఆర్డినేటర్ కె. అశోక్ రెడ్డి, బి. సురేందర్ రెడ్డి, ప్రకాష్, సుధాకర్ రెడ్డి, యూలో టేక్కీ నుండి స్కూల్ సక్సెస్ మేనేజర్ భానుచందర్, ఏరియా సేల్స్ మేనేజర్ అలెగ్జాండర్, పాఠశాల ప్రిన్సిపల్ జంగా సునీత మనోహర్ రెడ్డి జ్యోతి ప్రజలను చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు సాఫ్ట్ వేర్ అప్లికేషన్లు మొబైల్ యాప్, కోడింగ్ డెవలప్మెంట్ ఏ విధంగా చేయాలో నేర్చుకోవచ్చని పాఠశాల ప్రిన్సిపల్ వివరించారు. పాఠశాల స్థాయిలోనే నూతన ఆవిష్కరణలు, సాంకేతిక పరిజ్ఞానం అవసరమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహణతో విద్యార్థులు కొత్తగా ఆలోచించ గలుగుతారన్నారు. రోబోటిక్స్ ప్రాజెక్టులలో సర్వో స్వీప్, మాన్యువల్ బూమ్ బారియర్, అదేవిధంగా కోడింగ్ లో క్విజ్ టైం కాన్వా ఫార్మ్స్ చాలా ప్రత్యేకంగా నిలిచాయన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు..

## ఘనంగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు కొవ్వతులలో నివాళులు..

### మన్మోహన్ సింగ్ మరణం పార్టీ కి తీరని లోటు..

### యువజన కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ గుర్రం వాసు..

మానకొండూర్, ప్రభాతవార్త :

మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని యువజన కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ గుర్రం వాసు అన్నారు. ఆదివారం మానకొండూరు నియోజకవర్గం లోని అల్గునూర్ లో చౌరస్తాలో యువజన కాంగ్రెస్ తిమ్మాపూర్ మండల ఉపాధ్యక్షులు ఎలుక శ్రీధర్ ఆధ్వర్యం లో మాజీ దేశ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ కు కొవ్వత్తులతో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నేత గుర్రం వాసు మాట్లాడుతూ మాజీ దేశ ప్రధాని డా.మన్మోహన్ సింగ్ 14 ఏళ్ల పాటు దేశానికి అందించిన సేవలను కొనియాడారు. రిజర్వ్ బ్యాంకు చైర్మన్ గా, ఆర్థికమంత్రిగా, దేశ ప్రధానిగా ఆయన చేసిన సేవలను ఈ దేశం ఎన్నటికీ మర్చిపోదని పేర్కొన్నారు. భారతదేశ చరిత్ర పుటలలో డా.మన్మోహన్ సింగ్ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. ఆర్థిక మంత్రిగా దేశానికి ఒక కొత్త దశ, దిశ వైపు నడిపించిన గొప్ప ఆర్థిక వేత్త డాక్టర్ మన్మోహన్ సింగ్ అన్నారు. ప్రధానిగా పదేళ్ల పాటు ఆయన తీసుకొచ్చిన సంక్షేమ కార్యక్రమాలు పేదల జీవన ప్రమాణాలను గణనీయంగా పెంచాయని అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన ఘనత ఒక్క మన్మోహన్ సింగ్ దే అని, దేశం శాస్త్ర, సాంకేతిక రంగాల అభివృద్ధిలో ఆయన పాత్ర మరువలేనిది అన్నారు. దేశ వ్యాప్తంగా రైతు రుణమాఫీ చేసిన ఘనత ఆయనది. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టి గ్రామీణ పేదల జీవితాల్లో వెలుగులు నింపిన గొప్ప వ్యక్తి డా .మన్మోహన్ సింగ్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శిలు తాల్లపల్లి శ్రీకాంత్, బత్తిని విష్ణు మానకొండూర్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు తొర్తి అరవింద్, కరీంనగర్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు జక్కుల అఖిలేష్, మానకొండూర్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి మహేష్ చంద్ర, మానకొండూర్ మండల ఉపాధ్యక్షులు ముక్కెర సతీష్, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# 31లోపు.. వెయ్యి కోట్ల మద్యం అమ్మకాలు టార్గెట్



## జిల్లా, మండల కేంద్రాలలో ఊపందుకున్న మద్యం అమ్మకాలు జోరు

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో మద్యం అమ్మకాలు గత 10ఏళ్లతో పొల్చుకుంటే నాలుగు రెట్లు ఎక్కువగానే అమ్ముతున్నాయి. 2024 పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ, 2025 సంవత్సరానికి స్వాగతం పలికే సందర్భంగా మందుబాబుల అభిరుచులకు అనుగుణంగా, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆధేశాలతో బ్రాండి షాపులు 31 డిసెంబర్ రాత్రి 12గంటల వరకు, బార్లు రాత్రి ఒంటి గంట వరకు అమ్ముకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతించింది. ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు జిల్లాల వారిగా ఆ శాఖ అధికారులకు టార్గెట్‌లు ఫిక్స్ చేయడంతో ఎక్సైజ్ శాఖ బ్రాండి షాపులు, బార్ షాపు యజమానులకు కుప్పలు తెప్పలుగా మద్యం డిపోల నుండి లారీల్లో స్టాక్ పాయింట్ల నుండి షాపులకు మద్యం తరలిస్తున్నారు. ఈ అమ్మకాలు మొత్తం కొత్త యడాది వేడుకలను దృష్టిలో పెట్టుకుని, మద్యం డిపోల నుండి షాపులకు, బార్లకు గత నాలుగు రోజులుగా పంపిణీ చేస్తున్నారు. ఈ నాలుగు రోజులలో 565 కోట్ల మద్యం బ్రెవరీస్ గోదాంల నుండి జిల్లాల వారిగా మద్యం తరలించినట్లు ఎక్సైజ్ శాఖ వర్గాలు పేర్కొంటున్నాయి. ఆదివారం మద్యం డిపోలకు సెలవులు అయినప్పటికి స్టాక్ పంపిణీకి గోదాంలు ఓపెన్ చేసి ఉంచారు. ఈ యడాది డిసెంబర్ ముగిసే నాటికి రాష్ట్ర వ్యాప్తంగా వెయ్యికోట్ల రూపాయల అమ్మకాలు జరిపేందుకు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ టార్గెట్ చేసినట్లు మద్యం అమ్మకందారులు బాహటంగా చెబుతున్నారు. సర్కారు మద్యం తాగమంటున్నారు.. తాగి బయటకు వాహనాలపై వస్తే.. పోలీస్ శాఖ డ్రంక్ డ్రైవ్ కింద నోట్లో పైపు పెట్టి ఊదమంటున్నారు.. కేసులు నమోదు చేస్తున్నారు.. కోర్టుకు వెళ్తే.. అక్కడ న్యాయస్థానం మద్యం తాగడం తప్పు.. తాగి వాహనం నడపడం మరో తప్పు.. జురుమానా చెల్లించమంటుంది. దీనితో 31డిసెంబర్ వేడుకలు చేసుకునే మందు బాబులకు మనుసులో మనస్సు లేకుండా నిరాశ, నిస్పృహలకు లోనవుతున్నారు. మరో పక్క రాష్ట్ర వ్యాప్తంగా పోలీస్ శాఖ అధికారులు మద్యం ముసుగులో కొత్త యడాది వేడుకలకు యువతను టార్గెట్ చేసుకుని, సొమ్ము చేసుకునే కొన్ని ముఠాలు గంజాయి, ఇతరత్ర రకాల డ్రగ్స్, అక్రమంగా సరఫరా జరిగి యువత చేతికి అందితే.. తాగి వారి భవిష్యత్తును, వారి ఆరోగ్యాలను పాడుచేసుకుంటారని కరీంనగర్ జిల్లా పోలీస్ యంత్రాంగం జిల్లా ఉన్నతాధికారుల ఆందోళన వక్తం చేస్తూ, జిల్లా వ్యాప్తంగా మదక ద్రవ్యాలను అరికట్టడానికి పోలీస్ అధికారుల ఆధేశాల మేరకు హోం గార్డు మొదలుకుని, ఎసిపి వరకు మండలాలలో, గ్రామాలలో ఆరుబయట విచ్చలవిడిగా తాగే మద్యం, ఇతరత్ర మత్తు పదార్థాల సరఫరా మద్యం తాగి వాహనాలు నడపడంపై హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఇన్ని ఆటుపోట్ల మధ్య పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరానకి స్వాగతం పలికే మందుబాబులకు రేపు రానున్న రెండు రోజుల్లో వారు పడుతున్న కష్టాలు అంత, ఇంత కాదు.. అంత వర్ణనాథీథంగా ఉంది. మందుబాబులు ఎంజాయి చేయాలా..? డ్రంక్ ఆండ్ డ్రైవ్‌లో పోలీసుల టార్గెట్ నిండాలా..? రాష్ట్ర ఎక్సైజ్ శాఖకు వెయ్యి కొట్ల పంట పండాలా..? అన్న అంశాలపై సర్వత్ర కరీంనగర్ జిల్లా హుజురాబాద్ డివిజన్ పరిధిలో చర్చోపర్చలు కొనసాగుతున్నాయి.

**గ్రామాలలో బెల్ట్‌షాపుల జోరు..** కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాలలో ఒక్కొక్క గ్రామానికి 15-25బెల్ట్‌షాపులు ఏకదాటిగా 24 గంటలు అధిక ధరలకు మద్యం సరఫరా చేస్తున్నాయి. ఈ తతంగం అంత ఆయా సంబంధిత మండలాల ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌ల అధికారుల కనుసన్నల్లో నెల వారి మాముళ్ల ముట్టుతుండడంతో, విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు గ్రామాలలో మూడు పువ్వులు.. ఆరు కాయలుగా విరజిల్లుతున్నాయి. బెల్ట్‌షాపుల మూలంగా గ్రామాలలో 24/7 రోజులలో ఎనిటైంమద్యం దొరుకుంతుండడంతో గ్రామాలలో మద్యం ప్రియులు చావు అంచుల్లో ఆరోగ్యాలు గుల్లగా మారి, వారి కుటుంబాలకు భారంగా మారి, మద్యం మత్తులో తూగి పోతున్నారు. 31 డిసెంబర్ వేడుకల కోసం, గ్రామాలలో బెల్ట్ షాపుల యజమానులు ఇప్పటికే పెద్ద మొత్తంలో మద్యం కొనుగోళ్ల చేసి గ్రామాలలో వారు విక్రయించే వారి ఇండ్లతో పాటు, చుట్టుపక్కల తెలిసిన ఇండ్లలో మద్యం స్టాక్ చేసి పెట్టారు. హుజురాబాద్ డివిజన్ పరిధిలో ముఖ్యంగా, హుజురాబాద్‌లో మద్యం వ్యాపారులు ఆరు మాసాలుగా సిండికేట్‌గా మారి, అధిక ధరలకు విక్రయిస్తున్నారంటూ మద్యం బాబులు లబోదిబోమంటున్న, వారి గోడును పట్టించుకునే ప్రజాప్రతినిధులు గానీ, పోలీస్ యంత్రాంగం గానీ, నిద్రమత్తులో ఉన్న ఎక్సైజ్ శాఖ అధికారులు గానీ, పట్టించుకోకపోవడం వెనుక ఉన్న మతలబుపై ప్రజా సంఘాలు, దళిత సంఘాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఫిర్యాదు చేయడానికి ఆధారాలతో వివరాలు సేకరిస్తున్నారు.

# రాజన్నను దర్శించుకున్న పాట్నా హైకోర్టు జడ్జి

మొదటి పేజి తరువాయి..



ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కళ్యాణ మండపంలో జస్టిస్ దంపతులకు ఆలయ అర్చకులు వేదొక్త ఆశీర్వచనం అందజేశారు. సిరిసిల్ల సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి గడ్డం మేఘన పాట్నా హైకోర్టు జస్టిస్ కు పూల మొక్క అందించారు. ఆలయ ఈవో కె వినోద్ రెడ్డి జస్టిస్ దంపతులకు శేషవస్త్రం కప్పి, లడ్డు ప్రసాదం అందజేశారు. వీరి వెంట ఆర్డిఓ రాజేశ్వరరావు, వేములవాడ సిఐ వీరప్రసాద్, ఆలయ పర్యవేక్షకులు వారి నరసయ్య ఉన్నారు.

# కరాటే పోటీలో హుజురాబాద్ విద్యార్థుల ప్రతిభ



**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:** ఇటీవల హన్మకొండలో జరిగిన కియో జపాన్ షోటోకాన్ జాతీయ స్థాయి కరాటే పోటీలలో హుజురాబాద్ పట్టణానికి చెందిన కరాటే విద్యార్థులు బహుమతులు సాధించినట్లు గ్లోబల్ షోటోకాన్ కరాటే డు ఇండియా జిల్లా అధ్యక్షులు, కరాటే మాస్టర్ ఎస్కే జలీల్ తెలిపారు. ఈ పోటీలలో వివిధ విభాగాల్లో బహుమతులు సాధించిన వారిలో ఎస్కే సాదుల్లా బాబా కటాస్ లో గోల్డ్ మెడల్, జున్ను కావ్య, ఎండి. హుమేరా, తస్లీమ్, జి. నక్షత్ర, సిహెచ్. సాయి చరణ్ సిల్వర్ మెడల్, సిహెచ్. ఆదిత్య వర్ధన్లు సాధించారని ఆయన తెలిపారు. కరాటే లో విశేష ప్రతిభ కనబరిచిన వీరిని కరాటే మాస్టర్ జలీల్ ను పలువురు అభినందించారు.